


19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు 10


## జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా

# మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలులో తీసుకోవాల్సిన కార్యచరణపై రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్,రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ ఇలాంబర్తిలతోకల్సి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. గత సంవత్సరం తెలంగాణలో 25,934 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,7949 మరణాలు జరిగాయని,ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి ర్యాష్ డ్రైవింగ్,డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే జరిగినట్లు గుర్తించి, ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహారిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్ట్ కమిటీలు ఈనెలఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. ఇందులో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఆర్.అండ్ బి. అధికారి కన్వీనర్‌గా ఉంటారని,ఇందులో రవాణా శాఖ,ఆర్టీసి,విద్యా శాఖ అధికారులు,పోలీస్ ,ట్రాఫిక్,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో,పాఠశాలల్లో అధికారులతోకల్సి ఈ టీమ్ అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలను జనవరి,26న ప్రశంస పత్రాలతో సత్కరిస్తున్నట్లు,పాఠశాలల్లో రోడ్డు

మిగతా 2లో

## షేర్ గూడెం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి మళ్లీ జరపాలి

- లేకుంటే ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటాం
- బీసీల నాయకత్వంపై కాంగ్రెస్ కుట్రలు
- సర్పంచ్ ఎన్నికల్లో ప్రభుత్వం చెంప చెల్లుమనిపించారు
- ఎన్నికల్లో ప్రభుత్వం రిగ్గింగ్‌కు సైతం పాల్పడింది
- చట్టబద్ధ రిజర్వేషన్లు పెంచాకనే ఎన్నికలకు పోవాలి
- 42 శాతం విషయంలో రాజీపడం
- రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల భూకుంభకోణం
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్రలో భాగంగా సర్పంచ్ ఎన్నికల్లో పలుచోట్ల రిగ్గింగ్ సైతం జరిపిందని, రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, షేర్ గూడ గ్రామపంచాయతీ ఎన్నికలను రద్దుచేసి మళ్లీ జరపాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై వర్కింగ్ ప్రెసిడెంట్ లు నీల వెంకటేశం, రాజ్ కుమార్, సి రాజేందర్, బాధిత సర్పంచ్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. షేర్ గూడ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు చీర మౌనిక శ్రీనివాస్,

మిగతా 2లో






Where Healing Feels Personal

At **KIMS-SUNSHINE Hospitals** under the leadership of **Dr. A. V. Gurava Reddy**, we believe that every person who walks through our doors is not just a patient but a guest who is unwell.

Rooted in our Aapyaya philosophy, our Guest-First approach ensures that dignity, comfort, empathy and respect are woven into every interaction, from the moment you arrive until long after you return home.

While our clinical excellence and outcomes speak for themselves, we go beyond medicine to ensure that your experience matters as much as your treatment. With 30+ super specialties, every department works seamlessly as one healing ecosystem.

Backed by cutting-edge technology, including advanced robotic-assisted joint replacements and a multi-specialty surgical robot supporting complex procedures across disciplines, we combine innovation with compassion to redefine modern healthcare.

At KIMS-SUNSHINE Hospitals, healing is guided by care, strengthened by expertise and defined by an experience that is thoughtful, respectful and deeply human.

Advanced infrastructure. Expert hands. Human touch.

30+ Super Specialities
4 Joint Replacement Robots
1 Multi Speciality Surgical Robot
State-of-the Art Equipment
Patient = Guest Who's unwell

KIMS-SUNSHINE HOSPITALS

KIMS-SUNSHINE Hospitals
Begumpet, Metro Pillar No. C1327, Hyderabad, Telangana 500016, India.

www.kimssunshine.co.in
040 4455 0000

# జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి :**నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్‌లు చొరవ తీసుకోవలన్నారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్‌నెస్‌పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని,కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతి వారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్క్రాపింగ్ పాలసీద్వారా ఫిట్‌నెస్‌లేని వాహనాలను తొలగించడం జరుగుతుందని, ప్రమాదాలు జాతీయ రహదారులపైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్,వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. వాహనాదారుల్లో క్రమ శిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్‌చేసి నిబంధనలను ఉల్లఘించే వారికి ఛలాన్లు,వాహనదారులకు హెల్మెట్‌లు ధరించేలా చేయడం, సీటు బెల్ట్ పెట్టుకునేవిధంగా చేయడం ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడిచేవారిపై చర్యలు తీసుకోవడంవల్ల ప్రమాదాలు తగ్గించవచ్చున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెష్ ట్రీట్‌మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుందని,దీనిద్వారా బాధితుడి ఏడు రోజుల్లో లక్షా 50 వేలవరకు ఉచితంగా అందజేయబడుతుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించి వాహనాదారులు ప్రొత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్‌ద్వారా 25వేల్ క్యాష్ అవార్డుతో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2025లో రాష్ట్రంలో ఆనేక కార్యక్రమాలు చేయడంద్వారా జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరీ చేత అభినందనలు చెపుదామన్నారు. 2026 జనవరిలో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు,వాక్ థన్,పరుగులు,రంగోలి ముగ్గుల పోటీలు,రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు,ఆరోగ్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం,కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడంద్వారా అవగాహన కల్పించడ,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు,సమావేశాలు,వ్యాస రచన పోటీలు,డ్రాయింగ్ పోటీలు,వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్.సి.సి. బృందాలద్వారా అవగాహన,ఆడియో,విజువల్ మార్గాలద్వారా అవగాహన,స్థానిక రేడియో,సిటీ కెబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు,వీడియోలు,హోర్డింగ్‌లద్వారా అవగాహన,కళాకారుల బృందాలచేత అవగాహన ఆర్టీసి బస్సు కండక్టర్లద్వారా కరపత్రాల పంపిణీ,బస్టాండ్లలో హోర్డింగ్‌లు,డిస్ ప్లేలు,అనౌన్సర్‌లద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అధిక ప్రమాదకర కారిడార్లు,బ్లాక్ స్పాట్‌లని గుర్తించి,వాటిని తొలగించాలని,అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,ఏమ్మెల్యేలు, ఏమ్మెల్సీలు, ఐ.ఏ.ఎస్.లు,ఐ.పి.ఎస్.లు,ఆర్టీసి మెంబర్లు, నూతనంగా ఏన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు, అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ,పోలీస్,ఆర్టీసి,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ప్రసంగిస్తూ రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కిందిస్థాయినుంచి రాజధానివరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటును తగ్గించవచ్చున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహారించాలని,ఇటీవల ప్రమాదాలకు ప్రధాన కారణం ఓవర్ లోడ్‌వల్లే అని ఆయన గుర్తు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ సి.ఎస్. వికాస్ రాజ్, రవాణా శాఖ కమీషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్లు,అడిషనల్ డి.జి. లా అండ్ ఆర్డర్, మహేష్ భగవత్,ఆర్టీసి ఎం.డి. నాగిరెడ్డి,ఎం.జె.పి. సెక్రెటరి సైదులు,నేషనల్ హైవేస్ ఆథారిటీ అధికారులు,వివిధ సంక్షేమ శాఖ అధికారులు,రవాణా శాఖ అధికారులు,పోలీస్,ట్రాఫిక్,ఆర్. అండ్ బి.,విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# షేర్ గూడెం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి మళ్లీ జరపాలి

**మొదటి పేజీ తరువాయి :**మొలరం గంగాభవాని సత్యనారాయణ, ఓసి అభ్యర్థి నివేదిత రెడ్డి పోటీ పడ్డారన్నారు . వీరిలో అత్యధిక ఓట్లు వచ్చిన చీర మౌనికకు వ్యతిరేకంగా ఓసి అభ్యర్థి నివేదిత రెడ్డికి అనుకూలంగా, అధికారి 40 నుంచి 50 దొంగ ఓట్లు వేయించి 18 ఓట్లతో బీసీ అభ్యర్థి చీర మౌనికపై గెలిచినట్లుగా ప్రకటించాడని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన ఈ అధికారిని ఎలక్షన్ కమిషన్ వెంటనే సస్పెండ్ చేసి, తిరిగి మళ్లీ ఎన్నిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ నాయకత్వాన్ని దెబ్బతీసే కుట్రలకు తెరలిపిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాలలో భద్రాచలం, మేడ్చల్, ఖమ్మం, అదిలాబాద్ వంటి జిల్లాలలో బీసీలకు స్థానాలను రిజర్వ్ చేయలేదని అన్నారు. అయినప్పటికీ తమ ఉద్యమాల ఫలితంగా బీసీలలో వచ్చిన చైతన్యంతో జనరల్, రిజర్వేషన్స్ స్థానాలతో కలిపి దాదాపు 5200 స్థానాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వం చంప చెల్లుమనేల బీసీలు రాజకీయంగా గెలవడం అభినందనీయమన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను చట్టబద్ధ 42 శాతం రిజర్వేషన్లతో మాత్రమే జరపాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో తాము రాజీ పడమని ప్రకటించారు. హైకోర్టు, సుప్రీంకోర్టులలో కేసు గెలిచే అవకాశం ఉన్నందున ఎన్నికలకు తొందర లేదని సూచించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల విలువచేసే తొమ్మిది వేల ఎకరాల భూ కుంభకోణానికి రాష్ట్ర ప్రభుత్వం తెరలేపిందని వెల్లడించారు. ఈ భూములను పరిశ్రమలకు ఇచ్చే కంటే ఇండ్లు లేని పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు పృద్వి, ప్రీతం, కార్తీక్, నిఖిల్, మైలారం గంగాభవాని సత్యనారాయణ, చీర మౌనిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 35 లక్షలతో సీతారాంనగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## లిమల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృద్ధే ధ్యేయం : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన శాయశక్తు లా కృషి చేశానని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం ఆయన మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని సీతారాంనగర్ లో 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టను న్న భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనం తరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ కాల నీవాసుల వినతి మేరకు మరో నాలుగు వీధు లలో సిసి రోడ్డు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులకు సూచించా రు. ఇప్పటికే సీతారాంనగర్ కాలనీలో అనేక సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం వేసే రోడ్డుతో పాటుగా నూతనంగా పంపే రోడ్లు ప్రతిపా దనలతో ఈ కాలనీలో దాదాపు అన్ని రోడ్లు పూర్తయినట్లేనని చెప్పారు. నీటి సమస్య, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్, హార్టికల్చర్ చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్ తదితర పనులు అడి గిన వెంటనే చేసినందుకు కాలనీ వాసులు, కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలు పుతూ, ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు నవీన్, రమేష్, ఎస్ఎఫ్ ఏ బాలమణి, కాలనీ వాసులు సంతో ష్, సురేష్, సుబ్రహ్మణ్యం, శశాంక్, మదన్, ప్రేమ్, రాజు బీజేపీ నాయకులు నందు యాదవ్, మురళి గౌడ్, మాధవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## 28న జరిగే బీసీ జన భోజనాల కార్యక్రమం విజయవంతం చేయండి

### అనన్య ఎకో రిసార్ట్స్ లో బీసీ జన భోజనాల గోడపత్రిక ఆవిష్కరణ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : 130 బీసీ కులాల ఐక్యతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన బీసీ జన భోజనాల గోడ పత్రిక శనివారం ఉదయం ఆటోనగర్ లోని అనన్య ఎకో రిసార్ట్స్ లో బీసీ నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ ఈ నెల 28న హైదరాబాద్ ఆటో డ్రైవర్ డీర్ పార్క్ లోని ఆనన్య రిసార్ట్స్ లో జరిగే బీసీ జన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 130 బీసీ కులాల ఐక్యతతోనే బీసీ రాజ్యాధికారం సాధ్యమని, కలసి తిందాం రాజ్యాధికారాన్ని పంచుకుందామని అన్నారు.రాష్ట్రంలో జరగనున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీవాదాన్ని బలోపేతం చేస్తామని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గుజ్జ సత్యం, బొమ్మ రఘురాం నేత, కూరెళ్ళ వేములయ్య గౌడ్, పెద్ది జగదీష్ నేత, మల్యాల మదన్మోహన్ పటేల్, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్ నేత, కందికంటి శ్రీధర్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, దుస్స యాదగిరి, జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ కట్ట బబ్లూ గౌడ్, పూల నాగరాజు, ఉమా యాదవ్, బత్తిని సురేందర్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, కారింగుల నరేందర్ గౌడ్ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు చామకూర రాజు, కేవీ గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా...అయ్యప్ప స్వామి పడిపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ఇంట్లో అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా జరిగిన అయ్య ప్ప పడి పూజకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివి జన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ హజరై స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకు లు హజరైన స్వాములకు అన్నప్రసాదం ('భిక్ష') ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు గురు స్వాములు, కన్నెస్వాములు, స్థానిక పజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ధన్వంతరి కమలాకర్ శర్మపై దుష్ప్రచారం మానుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇన్వెస్టర్ల సొమ్ము చెల్లించేందుకు సిద్ధంగా ఉన్న ధన్వంతరి కమలాకర్ శర్మ పై కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ధన్వంతరి ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో సభ్యులు, ఇన్వెస్టర్లు రామకృష్ణ పాటిబండ, విజయ రాఘవ, రాజేంద్రప్రసాద్ , ప్రసన్న, డాక్టర్ చైతన్య లు మాట్లాడారు. ఇన్వెస్టర్లు కానటువంటి కొంతమంది వ్యక్తుల ప్రమేయంతో ఈ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇన్వెస్టర్లతో కోర్టు ఓ కమిటీ వేయాలని కోరారు. కమలాకర్ శర్మ తమ డబ్బులతో స్థిరాస్తులు కొన్నట్లుగా తెలిపారు. దాదాపు 1200 మంది ఇన్వెస్టర్లకు ఈ ఆస్తులను వారి పెట్టుబడులకు అనుకూలంగా పంపిణీ చేయొచ్చని సూచించారు. సిసిఎస్ అధికారులు ఈ విషయంలో తమకు అడ్డు తగులుతున్నట్లుగా పేర్కొన్నారు. వీరు తొలగితే తమ సమస్యను పరిష్కరించుకుంటామని అన్నారు. తమ డబ్బులు చెల్లించేందుకు కమలాకర్ శర్మ సిద్ధంగా ఉన్నాడని చెప్పారు. సంబంధం లేని వ్యక్తుల కారణంగా తాము రెండేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా వారు పేర్కొన్నారు.

# జాంబియా నర్సుకు ప్రాణాంతక రక్త క్యాన్సర్ ఉన్నా.. ధైర్యంగా పోరాటం,

● చికిత్స ప్రారంభానికి ముందు టీబీ గుర్తింపు, ● కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సతో పూర్తి ఆరోగ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జాంబియా దేశానికి చెందిన 27 ఏళ్ల నర్సును మృత్యుంజయురాలి గా నిలబెట్టాయి. ఆమె పేరు ముంబా మార్గరెట్. ఆమెకు అత్యంత ప్రాణాంతక మైన ఎక్యూట్ మైలోయిడ్ లుకేమియా (ఏఎంఎల్) అనే రక్త క్యాన్సర్ ఉంది. 2023 సెప్టెంబర్ నెలలో తొలిసారి ఆమెకు క్యాన్సర్ గుర్తించారు .ఆమెకు అత్యాధునిక చికిత్స అవసరమని, రక్తమూలుగ మార్పిడి చేయాలని తెలిపారు. ఎలాగైనా ప్రాణాలు నిలబెట్టుకోవాలన్న తపనతో ఆమె, సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్నారు. ముంబా మార్గరెట్ చికిత్స.. రక్తమూలుగ మార్పిడి చేయడానికి ముందే ఆమెకు టీబీ బయటపడింది. చికిత్స సమయంలో లుకేమియా వచ్చింది. దాంతో మళ్లీ కెమోథెరపీ చేయాల్సి వచ్చింది. ఈలోపు పలుమార్లు తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వచ్చాయి. ఇలాంటి అనేకానేక సమస్యలతో ముంబా మార్గరెట్ 40 రోజులు ఆస్పత్రిలోనే ఉండి.. ధైర్యంతో తన పోరాటం కొనసాగించారు. ఆమె సమస్య, అందించిన చికిత్స తదితర వివరాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన హెమటో ఆంకాలజీ విభాగాధిపతి, మూలకణ, రక్తమూలుగ మార్పిడి నిపుణుడు డాక్టర్ నరేంద్రకుమార్ తోట బృందం తెలిపారు. 2025 జూన్ 19న కిమ్స్ ఆస్పత్రిలో ముంబా మార్గరెట్‌కు తొలిసారి రక్తమూలుగ మార్పిడి చికిత్స చేశాం. కానీ, చికిత్స తర్వాత చాలా తక్కువ మంది రోగులకు మాత్రమే వచ్చే అత్యంత ప్రాణాంతకమైన సమస్యలు ఆమెకు వచ్చాయి. వాటిలో డిస్ఎలక్ట్రోలైటేమియా.. అంటే రక్తంలో సోడియం,పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం , క్లోరైడ్ లాంటివి విపరీతంగా పెరిగిపోయాయి. దానివల్ల నీరసం, వికారం, వాంతులు, మూర్ఛ, కిడ్నీ వ్యాధుల్లాంటివి వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే ఫెబ్రైల్ న్యూట్రోపెనియా.. అంటే ఇన్ఫెక్షన్లతో పోరాడే తెల్ల రక్తకణాలు బాగా తక్కువ అయిపోవడం అనే సమస్య కూడా వచ్చింది. గుండె, ఊపిరితిత్తుల పనితీరు సరిగా లేదు. దాంతోపాటు పోస్టీరియర్ రివర్సిబుల్ ఎన్‌సెఫలోపతి సిండ్రోమ్ (ప్రెస్) వల్ల ఉన్నట్టుండి తలనొప్పి, మూర్ఛ, చూపు సరిగా లేకపోవడం, గందరగోళం, స్పృహ కోల్పోవడం, మెదడు వెనకభాగంలో వాపు లాంటి సమస్యలు వచ్చాయి. ఒకానొక సమయంలో అసలు ఆమె బతికే అవకాశాలు లేవనిపించింది. ముంబాకు ఏడు సార్లకి పైగా కార్డియాక్ అరెస్టులు కావడంతో పదేపదే సీపీఆర్ చేయాల్సి వచ్చేది. ప్రతిసారీ రక్తమూలుగ మార్పిడి, క్రిటికల్ కేర్, కార్డియాలజీ బృందాలు ఆమెను ఎలాగైనా బతికించాలని విశ్వప్రయత్నాలూ చేశాయి. అదే సమయంలో ముంబా మార్గరెట్ సైతం ప్రాణాలు నిలబెట్టుకోవడానికి అసాధారణ ధైర్యం ప్రదర్శించారు. దానికి తోడుగా ఆమెకు అందిన అత్యున్నత స్థాయి వైద్యం, కిమ్స్ ఆస్పత్రిలో సమన్వయంతో కూడిన వైద్యసేవలు, ఆధునిక సాంకేతికత, నిరంతర అప్రమత్తతతో కూడిన వైద్య బృందం కలిసి పరిస్థితిని ఆమె వైపు తిప్పాయి.నేడు ముంబా మార్గరెట్ ఒక ఆశాకిరణం. అత్యంత ప్రమాదకర లుకేమియా నుంచి వరుస ప్రాణాంతక సమస్యల వరకు అన్నింటినీ జయించి ఆమె తన జీవితాన్ని తిరిగి పొందారు. నెలల తరబడి సాగిన చికిత్సల అనంతరం ఆమె ఆరోగ్యంగా, స్థిరంగా నిలిచారు. స్వదేశం జాంబియాకు తిరిగి వెళ్లేందుకు సంపూర్ణ శక్తితో సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులను మళ్లీ కలవాలనే ఆశతో, తన నర్సింగ్ వృత్తిని తిరిగి కొనసాగించాలనే కలలతో ఆమె ప్రయాణానికి సిద్ధమయ్యారు. ముంబా పోరాటం ఆధునిక చికిత్సలకు, కిమ్స్ ఆంకాలజీ విభాగం నిబద్ధతకు నిదర్శనం. ఆస్పత్రిలోని హెమటాలజీ, మూలుగ మార్పిడి బృందాలు, వీటన్నింటితో పాటు.. ఆ యువనర్సు చూపించిన అపారమైన తెగువతోనే ఆమె భవిష్యత్తు నిలిచింది. ధైర్యానికి సరిహద్దులు ఉండవని, సరైన చికిత్సతో బలమైన ఆశ ఉంటే ఎంతటి పోరాటాన్నైనా గెలవవచ్చని ముంబా మార్గరెట్ జీవితం చెబుతోంది.

## సైబర్ నేరగాళ్ల మాయజాలాన్ని ఛేదించాలంటే పోలీసుల నిఘా మాత్రమే సరిపోదు ప్రతి ఇల్లు ఒక రక్షణ కోటగా మారాలి

నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సైబర్ నేరగాళ్ల మాయజాలాన్ని ఛేధించాలంటే కేవలం పోలీసుల నిఘా మాత్రమే సరిపోదని,ప్రతి ఇల్లు ఒక రక్షణ కోటగా మారాలని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పిలుపునిచ్చారు. ప్రజల్లోని భయం,అత్యాశలను పెట్టుబడిగా మార్చుకుని నేరగాళ్లు చెలరేగిపోతున్నారని,వీటిని అడ్డుకునేందుకు ప్రతి కుటుంబంలో ఒకరు "సైబర్ సింబా"గా మారి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. శనివారం వెస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మధురానగర్‌లో నిర్వహించిన "జాగృత్ హైదరాబాద్- సురక్షిత్ హైదరాబాద్" అవగాహన సదస్సులో హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సాంకేతికత ఎంతో పెరుగుతుందని,మోసాలు,అంత కొత్త పుంతలు తొక్కుతున్నాయని, లాటరీ తగిలిందనే,గిఫ్ట్ వచ్చిందనో ఆశ చూపి బుట్టలో వేసుకోవడం ఒక ఏత్తు అయినే,ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ,మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కున్నారంటూ "డిజిటల్ అరెస్ట్" పేరుతో భయపెట్టి డబ్బులు గుంజేయడం మరో ఏత్తుఅని ఆయన వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించడాన్ని "గోల్డెన్ అవర్" అంటారని, బాధితులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డయల్ 1930 నెంబర్‌కు కాల్ చేయడం లేదా పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంవల్ల పోగొట్టుకున్న సొమ్మును ఫ్రీజ్‌చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రిస్మస్,న్యూ ఇయర్,సంక్రాంతి పండుగల వేళల్లో ఆఫర్లు,గిఫ్ట్ కూపన్లపేరుతో వచ్చే మెసెజ్‌లు,వాట్సాప్ లింకులపట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. నగరాన్ని సైబర్ క్రైమ్ రహితంగా మార్చేందుకు మంగళ,శనివారాల్లో పోలీసులు ఇంటింటికివెళ్ళి ప్రచారం చేస్తున్నారని,ఈ యజ్ఞంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు "సైబర్ సింబా" వాలంటీర్ల వ్యవస్థను తెచ్చామన్నారు. సీనియర్ సిటిజన్లను టార్గెట్ చేస్తునన నేరగాళ్లపట్ల కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని,మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ విచారణ వేగంగా జరుగుతుందని,త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. నగర అదనపు సి.పి. శ్రీనివాసులు ప్రసంగిస్తూ ఐబొమ్మ రవి విచారణలో కీలక సమాచారం రాబడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి.సి.పి. ఏ. అరవింద్ బాబు,వెస్ట్ జోన్ డి.సి.పి. సిహెచ్. శ్రీనివాస్,కాలనీ అధ్యక్షులు మనోహర్‌రావు,అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ సుదర్శన్ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్, స్థానికవాసుల తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుదర్శన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ నిర్మల్ కుమార్, ట్రెజరర్ సుధాకర్, జాయింట్ సెక్రటరీ కోటేశ్వర్ రావు, కాంక్రీట్ డెస్టినా అపార్ట్మెంట్స్ ప్రెసిడెంట్ పవన్, హానరరీ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజేంద్ర చారి, వెంకటేశం, సుబ్రహ్మణ్యం, వాణి, మానస, మాట్రిక్స్ యూత్ మెంబర్స్ కోటేశ్వరరావు, రంజిత్, సిద్ధార్థ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైమానిక దళ పరేడ్‌ను వీక్షించిన గీతం విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :భారత వైమానిక దళ అధికారుల ప్రతిష్టాత్మక గ్రాడ్యుయేషన్ వేడుకను వీక్షించే అరుదైన అవకాశం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు కలిగింది. భారత వాయుసేన - గీతం మధ్య ఉన్న అవగాహన ఒప్పందం మేరకు, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీని గీతం విద్యార్థులు సందర్శించారు. ఈ పర్యటనను ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయం చేశారు.గీతం హైదరాబాదు నుంచి 35 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులతో కూడిన ప్రతినిధి బృందం అధికారిక గ్రాడ్యుయేషన్ పరేడ్ కు హాజరయ్యారు. ఆ తరువాత నిర్వహించిన అద్భుతమైన ఎయిర్ షోను ఆస్వాదించారు. భారత వైమానిక దళం యొక్క క్రమ శిక్షణ, ఖచ్చితత్వం, వృత్తి నైపుణ్యం, అధునాతన సాంకేతిక సామర్థ్యాల గురించి విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. దీనిని విద్యార్థులకు జీవితకాల అనుభవంగా ప్రొఫెసర్ పర్వేకర్ అభివర్ణించారు.వేడుకలో విద్యార్థుల ఉత్సాహం, గర్వభావాన్ని చూడడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. యువ మనస్సులను తీర్చిదిద్దడంలో ఇటువంటి సంస్థాగత సహకారాల విలువను ఇది పునరుద్ఘాటించిందని ఆమె అభిప్రాయపడ్డారు.అనుభవపూర్వక అభ్యాస అవకాశాలను అందించడం లో, ప్రముఖ జాతీయ రక్షణ సంస్థలతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడంలో గీతం యొక్క నిబద్ధతకు ఈ సందర్శన నిదర్శనంగా నిలుస్తుంది.

### కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్



మియాపూర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు తారకరామారావును శనివారం నంది నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తిరుమలేష్ కేటీఆర్‌కు శబరిమల అయ్యప్ప ప్రసాదాన్ని అందజేశారు.

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్







నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామం సర్వేనెంబర్ 331 నందు ఓ ప్రయివేట్ కన్స్ట్రక్షన్ 23 అంతస్థుల 8 వేల పైచిలుకు గజాలలో హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకుని, నిర్మాణం నందు సర్వే నెంబర్ 334లో ప్రభుత్వ భూమి 2700 గజాలు, నాలా, బండ్లవాట ఆక్రమించుకొని అక్రమ నిర్మాణంపై రంగారెడ్డి జిల్లా మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా ప్రస్తుత కలెక్టర్ కార్యాలయం సహకరించడంపై అసహనం వ్యక్తం చేస్తూ శనివారం ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ మాన్యువల్ అనుమతులు గత ప్రభుత్వం హయాంలో 2022లో అనుమతులు రావడానికి కారణం నిర్మాణ వెనుక బడా నేతలు ఉండడమే కానీ నిర్మాణం జరుగుతున్న వాస్తవ పరిస్థితులను చూస్తే వారి సర్వే నెంబర్లు 331 దాటుకొని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 334 నందు ఆక్రమించుకొని, నాలా ఆక్రమణ, బండ్లబాట ఆక్రమించుకొని అక్రమ అనుమతులు పొందడం జరిగిందన్నారు. ఈ అక్రమ అనుమతులపై గతంలోనే తాము ఫిర్యాదు చేయగా హెచ్ఎండిఏ కొన్ని రోజులు పని ఆపేసిన మళ్లీ నిర్మాణ అనుమతులకు లైన్ క్లియర్ చేసిందన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో మళ్లీ అన్ని డిపార్ట్మెంట్ లతో జాయింట్ సర్వే చేసి, ప్రభుత్వ భూమిని గుర్తించి కాపాడాలని, అనుమతులకు విరుద్ధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని గత 2 సంవత్సరంలుగా నిర్మాణ పనులు జరుగుతున్న మున్సిపల్, రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు గతంలో తాము ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నట్టుగానే కనిపిస్తుందన్నారు. తక్షణమే నిర్మాణ పనులు నిలుపుదల చేసి, ప్రభుత్వ భూములో భవన నిర్మాణాన్ని కూల్చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నందున తక్షణ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన రంగారెడ్డి జిల్లా ఎడి సర్వేయర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్

## డిఎస్ఆర్ ది ట్విన్స్ ప్రారంభించిన చినజీయర్ స్వామి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరంలోని రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించే దిశగా ప్రముఖ సంస్థ డిఎస్ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అడుగులు వేసింది. గచ్చిబౌలిలోని నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యంత విలాసవంతమైన జంట భవనాల ప్రాజెక్ట్ 'డిఎస్ఆర్ ది ట్విన్స్' ను ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్ట్‌లోని 16 వేల చదరపు అడుగుల మోడల్ ఫ్లాట్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత జె. ఆదిశేషగిరిరావు, డిఎస్ఆర్ ఎం.డి డి. రఘురామిరెడ్డి, వ్యవస్థాపకులు డి. అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ ప్రత్యేకతలు: భారతదేశంలోనే మొదటిసారి: దేశంలోనే తొలిసారిగా ఒక అంతస్తులో కేవలం ఒక్క యూనిట్ (15,999 చ.అడుగులు) మాత్రమే ఉండేలా ఈ అపార్ట్‌మెంట్‌ను రూపొందించారు. యాజమాన్యం మరియు ప్రముఖుల మాట్లాడుతూ జె. ఆదిశేషగిరిరావు (సినీ నిర్మాత): "మూడున్నర ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ టవర్లలో 5 పడక గదులతో పాటు పనివారికి ప్రత్యేక వసతులు ఉండటం విశేషం. ఇది నగర స్థిరాస్తి రంగ కిరీటంలో కలికితురాయిగా నిలుస్తుంది. డి. అభిషేక్ రెడ్డి (వ్యవస్థాపకులు): విలాసమంటే కేవలం ఆడంబరం కాదు, అది సౌకర్యం, నాణ్యతల కలయిక. అత్యున్నత జీవన ప్రమాణాలను ఆస్వాదించాలనుకునే వారి కోసం దీనిని నిర్మించాము. డి. రఘురామిరెడ్డి (ఎం.డి): "భారతదేశంలో ఇంత భారీ విస్తీర్ణంలో ఇంత విలాసవంతమైన ఫ్లాట్లను నిర్మించడం ఇదే తొలిసారి. పర్యావరణ హితమైన శక్తి సామర్థ్యం గల విద్యుత్ వ్యవస్థలను ఇక్కడ పొందుపరిచాము." హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త బెంచ్‌మార్క్‌గా నిలవనున్న 'ది ట్విన్స్', విలాసవంతమైన గృహాలను కోరుకునే వారికి ఒక గొప్ప గమ్యస్థానం కానుంది

# ఎలషాద్దాయి బైబిల్ కాలేజీలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలోని ఎలషాద్దాయి బైబిల్ కాలేజీ ఇండియాలో సెమీ క్రిస్టమస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో చర్చి విశ్వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రెవ. శాంసన్ ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని అందించారు. దేవుడు మానవాళిపై చూపిన అనంతమైన ప్రేమకు చిహ్నమే క్రిస్మస్ అని, శాంతి, సహనం కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఏల్ షద్దాయి ఫైర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు రెవ. స్వామి దాస్ అధ్యక్షతన ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో: రెవ. రవికుమార్, పాస్టర్ శామ్యూల్, సిస్టర్ షర్మిల జాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విందు కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి.



## నగరంలోని పలు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించిన భారత ప్రధాన ఏన్నికల కమీషనర్ సి.ఈ.సి. జ్ఞానేష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత ప్రధాన ఏన్నికల కమీషనర్ జ్ఞానేష్‌కుమార్ శనివారం కుటుంబ సభ్యులతోకల్సి హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రాత్మక,సాంస్కృతిక ప్రాధాన్యగల ప్రాంతాలను సందర్శించారు. ముందుగా ఆయన మధ్యాహ్నం శ్రీశైలంనుంచి నగరానికి చేరుకున్న భారత ప్రధాన ఏన్నికల కమీషనర్ ముందుగా గోల్కోండ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. గోల్కొండ కోటకు సంబంధించిన చారిత్రక,శిల్పకళా విశేషాలను పురావస్తు శాఖ అధికారులు ప్రత్యేకంగా సి.ఈ.సి.కి వివరించారు. అనంతరం సి.ఈ.సి. హుస్సేన్‌సాగర్‌ను సందర్శించి,అక్కడనున్న సరస్సు మధ్యలో ప్రతిష్టితం చేసిన బుద్ధ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఏన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి,అదనపు ప్రధాన ఏన్నికల అధికారి లోకేష్‌కుమార్, ఉప ప్రధాన ఏన్నికల అధికారి సత్యవాణితోపాటు ఏన్నికల విభాగానికి చెందిన ఇతర అధికారులు సి.ఈ.సి.వెంట ఉన్నారు. సాయంత్రం నగరంలోని ప్రసిద్ధ చార్మినార్‌ను సి.ఈ.సి. సందర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు విచ్చేసిన భారత ప్రధాన ఏన్నికల కమీషనర్ జ్ఞానేష్‌కుమార్‌ను తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### శ్రీ అభయ ఆంజనేయ స్వామి కమిటీ వారిచే అయ్యప్ప స్వాములకు అన్నదానం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సి.ఐ మహేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాహెబ్‌నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్ సొసైటీ ఆధ్వర్యంలో సాహెబ్‌నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. కమిటి చైర్మన్ కొత్త శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్స రాలుగా నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం 25వ రోజు సందర్భంగా వనస్థలిపురం సి.ఐ మహేష్‌గౌడ్ హాజరై అయ్యప్ప స్వాముల అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న దానం చేసి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి సురేష్‌గౌడ్, గురు స్వాములు గడ్డం దాస్‌గౌడ్, బద్దుల మల్లేష్ యాదవ్, కారింగుల దేవే ందర్‌గౌడ్, అంజి, స్వాములు నీలా రాజశేఖర్‌గౌడ్, చెరుకు జగన్‌గౌడ్, సైదులు, శివ, వర్సిత్‌గౌడ్, చారి, బాలరాజు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకోసం కృషి- అడ్లా శైలజ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. పార్సీగుట్ట వికలాంగుల హక్కుల సాధన సమితి నియోజకవర్గ కమిటీ ఈ వేడుకను నిర్వహించింది.అడ్డాల విజయ,కే.సరిత,కవిత, వై.సరిత, డి.కళాజ్యోతి–అతిథులుగా పాల్గొన్నారు.వారిని సత్కరించారు. అడ్డగుట్ట ఆర్ఐఓ పాయింట్ బస్‌స్టాప్‌లో ఈ కార్యక్రమం జరిగింది.అడ్లా శైలజ టీవీహెచ్ఎస్ఎస్ అధ్యక్షురాలు ఈ వేడుకను నిర్వహించింది. స్టేట్ అధ్యక్షులు జవాబు శ్రీనివాస్, కిరణ్ గుత్తికొండ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు.సారా,సుష్మ ,రాధికలు పాల్గొన్నారు. వీరందరిని సంస్థ ఘనంనగా సత్కరించింది. ప్రభుత్వం నుండి వికలాంగులకు రావాల్సిన సంక్షేమం ,హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని శ్రీనివాస్,కిరణ్‌లు పేర్కొన్నారు. హక్కుల సాధనకోసం సంస్థ కృషి చేస్తుందని అడ్లాశైలజ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# స్వరాక్షర పాటల విభావరి!! :



స్వరాక్షర ఆర్ట్ క్రియేషన్స్ వ్యవస్థాపకులు కే.వేణుమాధవ రెడ్డి ప్రణీత రెడ్డి ఆధ్వర్యంలో పాటల విభావరి త్యాగరాయ గానసభలో నిర్వహించారు జీవితం సప్తసాగర గీతం – శీర్షికన ఈ కార్యక్రమం జరిగింది.వేణు ప్రణీతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ విభావరి జరిగింది.ఆచార్య టీ.గౌరీ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.వేణు ప్రణీతలు చక్కటి పాటలు పాడారు. సిద్దు మానస మన్విత భాస్కర్ పాటలు పాడారు
**: ముషీరాబాద్‌మేజర్ న్యూస్:**

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు హేయమైన చర్య

### ఏఐసిసి కో–ఆర్డినేటర్ పివి రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం (ఎమ్‌జిఎన్ఆర్ఇజిఎస్) పేరు మార్చడాన్ని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కో–ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఏఐసిసి పిలుపు మేరకు ఎమ్‌జి రోడ్‌లోని ధర్నాలో పాల్గొని కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమములో పాల్గొని కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పేరు మార్పును ఉపసింహరించుకొని పక్షంలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఉద్యమం తీవ్రతరం చేస్తామని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రముఖ సంఘ సేవకులు అన్నా హజారేను కలిసి గోమాత జ్ఞాపికను అందజేసిన పరమేశ్వరి శర్మ




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకులు అన్నా హజారేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ పరమేశ్వరి శర్మ కల్సి,ఆయనకు ప్రత్యేకంగా గోమాత జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రాష్ట్రంలో గో సంరక్షణకోసం చేపడు తున్న పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు.

### ప్రజా భవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతులమీదుగా అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్ న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ప్రజావాణి,కలెక్టర్ ప్రజావాణి,వాట్సాప్ ప్రజావాణి దరఖాస్తులు అధిక శాతం దరఖాస్తులను పరిష్కరించినందుకుగాను శుక్రవారం బేగంపేట్‌లోని ప్రజా భవన్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు చేతులమీదుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేక అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు జి. ముకుందరెడ్డి,కదిరివన్ పలని,డి.ఆర్.ఓ. వెంకటాచారి తదితరులు పాల్గొని,అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. .

# "భగత్‌సింగ్ బస్తీవాసులకు డబుల్ బెడ్‌రూములు కట్టించాలి!!"

### ఎమ్మెల్యే ముఠాగోపాల్ వినతికి స్పందించిన మంత్రి పొన్నం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కలిసారు. బాగ్‌లింగంపల్లిలోని భగత్‌సింగ్ నగర్ నివాసులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ కట్టించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంత్రి పొన్నంకు అందజేసారు. మంత్రి పొన్నం వెంటనే స్పందించి కలెక్టర్ చందనకు ఫోన్‌చేసి మాట్లాడటం విశేషం!ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నేత ముఠాజయసింహ, శంకర్ ముదిరాజ్, దామోదర్‌రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, కళ్యాణ్‌నాయక్, నితిన్ ,బస్తీవాసులు- లింగమయ్య, శీను, రాములు, సురేష్, వినయ్, గాలయ్య, శాంత, అలివేలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఔషధ విద్యా పరిశోధనా సంస్థ నైపర్

## ఘనంగా నైపర్ 13వ స్నాతకోత్సవం వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, జాతీయ ఔషధ విద్యా పరిశోధనా సంస్థ (నైపర్), హైదరాబాద్ బాలానగర్‌లో 13వ స్నాతకోత్సవ%శ% సంస్థ ఆడిటోరియంలో విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రొఫెసర్ దుర్గ్ సింగ్ చౌహాన్ (ఉత్తరాఖండ్ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉత్తరప్రదేశ్ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, ఎఐయూ%-%న్యూఢిల్లీ మాజీ అధ్యక్షుడు, యూజీసీ, డీఎస్టీ, ఎన్ఏబీఎల్, ఎన్బిఎ ఏఐసిటీఈ మాజీ సభ్యుడు) డా. మురళి రామచంద్ర, ఆరిజీన్ ఆంకాలజీ లిమిటెడ్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు, దేశవ్యాప్తంగా ఉన్న నైపర్ సంస్థల డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గౌరవప్రదంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ శైలేంద్ర సరాఫ్ మాట్లాడుతూ, కేవలం 18 సంవత్సరాల కాలంలోనే నైపర్ హైదరాబాద్ ఔషధ విద్యా పరిశోధన రంగంలో అత్యుత్తమ కేంద్రంగా అవతరించిందని తెలిపారు. దీనికి నిదర్శనంగా నైపర్%-%2025లో 5వ ర్యాంక్ సాధించిందని చెప్పారు. బలమైన పరిశోధన ఫలితాలు, పరిశ్రమ%-%అకాడమిక్ భాగస్వామ్యాలు మరియు విద్యార్థుల ప్రతిభే ఈ నిరంతర అభివృద్ధికి కారణమని పేర్కొన్నారు. నైపర్ హైదరాబాద్ ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులు, దేశీ%-%విదేశీ ప్రముఖ ఔషధ పరిశ్రమల్లో, పరిశోధనా సంస్థలు విద్యాసంస్థల్లో సేవలందిస్తూ సంస్థ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో పెంచుతున్నారని ఆయన తెలిపారు. 2025 సంవత్సరంలో 205 పరిశోధనా వ్యాసాలు ప్రతిష్ఠాత్మక జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయని, 28 దాఖలు చేసిన పేటెంట్లలో 07 మంజూరయ్యాయని, అలాగే అధ్యాపకులు ఒకే విద్యా సంవత్సరంలో రూ.7.38 కోట్ల పరిశోధన గ్రాంట్లు సాధించారని వెల్లడించారు. ఇది సంస్థ చరిత్రలోనే అత్యధికమని చెప్పారు. ఈ సందర్భంగా ఔషధ విభాగం, భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డా. మురళి రామచంద్ర విద్యార్థులను అభినందిస్తూ, ఆరోగ్య రంగంలో రోగి కేంద్రిత విధానం, అందుబాటు ధరలు, ఇంకా తీరని రోగుల అవసరాలు నాణ్యత ఆధారిత పరిశోధనపై దృష్టి పెట్టాలని సూచించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), కొత్త సాంకేతికతల స్వీకరణ, నిరంతర నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ%-%విశ్వవిద్యాలయ సహకారం, నియంత్రణ అవగాహన అంతరశాఖల సహకారం అవసరమని చెప్పారు. వైఫల్యాన్ని విజయానికి మెట్టుగా తీసుకొని, 'వికసిత్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలకు యువత సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ దుర్గ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగంలో విద్య



యొక్క మూల్యాలపై దృష్టి సారిస్తూ సత్యం, జ్ఞానం మరియు ఆరోగ్యం వ్యక్తిగత జాతీయ అభివృద్ధికి కీలక స్తంభాలని తెలిపారు. ఉపాధ్యాయుడు బోధించిన తర్వాత ఆయన ముఖంలో కనిపించే తృప్తియే నిజమైన ఆనంద సూచిక అని వ్యాఖ్యానించారు. స్వామి వివేకానందుడు%-%గురు భక్తి (శ్రీరామకృష్ణ పరమహంస%-%శిష్యులపై గర్వం ఉదాహరణలతో ఉపాధ్యాయ%-%విద్యార్థి సంబంధం పవిత్రతను వివరించారు. అజ్ఞానం అపార్థాలకు కారణమవుతుందని, జ్ఞానమే దీర్ఘకాలిక పరిష్కారాలను ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. స్నాతకోత్సవ%శ% సందర్భంగా మొత్తం 222 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. వీరిలో 28 మంది పీహెచ్.డి. పరిశోధకులు కాగా, ఎం.ఎస్. (ఫార్మా.), ఎం.టెక్. (ఫార్మా.) ఎం.బి.ఏ. (ఫార్మా.) కార్యక్రమాలకు చెందిన 194 మంది విద్యార్థులు ఉన్నారు. ఉత్తమ విద్యా ప్రదర్శనకు గుర్తింపుగా వివిధ విభాగాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేయబడ్డాయి. గోల్డ్ మెడల్ పొందిన విద్యార్థులు వీరే, ప్రియ వర్షిణి కె (మెడిసినల్ కెమిస్ట్రీ), నివ్దుంగే రోహిత్ సంతోష్ (ఫార్మాస్యూటికల్ అనాలిసిస్), పై సోనాల్ సంతోష్ మరియు సయ్యద్ అలీ అబ్రార్ (ఫార్మకాలజీ %ు% టాక్సికాలజీ), దిషా సాంఖ్యాశ్రీ (రెగ్యులేటరీ టాక్సికాలజీ), సహానే ప్రజక్తా విశ్వనాథ్ (ఫార్మాస్యూటిక్స్), మహమ్మద్ నిజాం వి.పీ. మరియు సౌందర్య ఎం. (రెగ్యులేటరీ అఫైర్స్), హర్షిత ఆర్. (ఫార్మాకోఇన్ఫర్మాటిక్స్), మధుమిత పి. (నేచురల్ ప్రోడక్ట్స్), అడ్డిపీర్ల మనస గౌడ్ (బయోఫార్మాస్యూటికల్స్), బసీమ సి. %ళి%ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ప్రాసెస్ కెమిస్ట్రీ)%రి%, మహాలే యోగేశ్ మహాదు (మెడికల్ డివైసెస్), శ్రీమతి బాకి మహిమ రెడ్డి (ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్). స్నాతకోత్సవ%శ% ముగింపులో డా. శైలేంద్ర సరాఫ్ పట్టభద్రులకు ప్రేరణాత్మక ఉపదేశం (ఎగ్జార్టేషన్) అందించి, వారి వృత్తి జీవితంలో ఉత్తమత, ఆవిష్కరణలు నైతిక విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అనంతరం సంస్థ, అన్ని పట్టభద్రులను గోల్డ్ మెడల్ విజేతలను వారి విశిష్ట విద్యా విజయాలకుగాను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారు భారతదేశంలోనే కాక విదేశాల్లో కూడా విద్య, పరిశ్రమ, పరిశోధన మరియు ఆరోగ్య రంగాల్లో ముఖ్యమైన సేవలు అందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఉత్సాహభరిత వాతావరణంలో దీక్షాంత సమారోహం ముగిసింది.

# బేల్ ట్రీ హొటల్స్ నూతన కిచెన్ విభాగం ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ఆతిథ్య రంగ సంస్థ బేల్ ట్రీ హొటల్స్ తమ సేవలను మరింత విస్తరిస్తూ, అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన కిచెన్ విభాగాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా 'కుంభమేళా' ఫేమ్ ప్రముఖ సినీ నటి మోనాలిసా హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. హొటల్ యాజమాన్యం, సిబ్బంది ఆమెకు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. మోనాలిసా రాకతో హొటల్ పరిసర ప్రాంతాలు అభిమానులతో కోలాహలంగా మారాయి. కిచెన్ విభాగాన్ని సందర్శించిన మోనాలిసా అక్కడి సౌకర్యాలను పరిశీలించి, వంటగది అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యంత శుభ్రంగా ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. "బేల్ ట్రీ హొటల్ కిచెన్ విభాగం ఎంతో ఆకర్షణీయంగా, హైజీనిక్‌గా ఉంది. ఇక్కడ ఆహార ప్రియులకు అద్భుతమైన రుచులు అందుతాయని నమ్మకం ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా కొన్ని వంటకాలను పరిశీలించి, కిచెన్‌లో కాఫీ తయారు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. షెఫ్‌ల నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, ఇక్కడ తయారయ్యే వంటకాలు ప్రత్యేకంగా ఉంటాయని కొనియాడారు. ఈ సందర్భంగా బేల్ ట్రీ హొటల్స్ అధినేత రాజారెడ్డి హొటల్ పేరుకు ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యాన్ని వివరించారు. "బేల్ ట్రీ అంటే బిల్వ వృక్షం. పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన బిల్వ పత్రాల చెట్టు పేరునే మా హొటల్‌కు పెట్టుకున్నాం. శివుడు అన్నదాత కూడా. కాశీ అన్నపూర్ణేశ్వరి సమేతుడైన ఆ విశ్వేశ్వరుడి ఆశీస్సులు మా సంస్థపై ఉండాలని కోరుకుంటున్నాం" అని చెప్పారు. కస్టమర్లకు అందించే భోజనం ఒక ప్రసాదంలా ఉండాలన్న భావనతోనే ఈ హొటల్స్‌ను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాజారెడ్డి మాటల్లో శివుడిపై ఉన్న అచంచలమైన విశ్వాసం, వ్యాపారాన్ని లాభాపేక్షతో మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక భావనతో నడిపిస్తున్న తీరు అందరినీ ఆకట్టుకుంది. ప్రతి పనిని మహాశివుడి స్మరణతోనే ప్రారంభిస్తామని, ఈ నూతన కిచెన్ విభాగం ప్రారంభ సమయంలో కూడా ఆ పరమేశ్వరుడిని స్మరించుకున్నామని ఆయన తెలిపారు. బేల్ ట్రీ హొటల్స్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రశాంతత, పవిత్రత అనుభూతి కలగాలన్నదే తమ సంకల్పమని పేర్కొన్నారు. ఇక మరో యజమాని బాపిరెడ్డి మాట్లాడుతూ, కస్టమర్ల ఆరోగ్యం, రుచికి పెద్దపీట వేస్తూ ఈ కిచెన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలిపారు. అత్యాధునిక పరికరాలతో పూర్తిగా శానిటైజ్ పద్ధతిలో వంటగదిని నిర్వహిస్తున్నామని, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్‌తో పాటు కాంటినెంటల్ వంటకాలు అందించేందుకు ప్రత్యేక షెఫ్‌లను నియమించినట్లు చెప్పారు. మోనాలిసా రాకతో కిచెన్ ప్రారంభోత్సవం అట్టహాసంగా ముగియగా, నాణ్యమైన ఆహారం, అద్భుతమైన రుచులతో బేల్ ట్రీ హొటల్స్ త్వరలోనే నగరంలో హాట్ ఫేవరెట్‌గా మారనున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో ఆనాటి అధికార పార్టీ లు 90 శాతం గెలిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన 50% సీట్లతో బుద్ధి తెచ్చుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ నేతలు పర్వత సతీష్ కుమార్, నాగుల శ్రీనివాస్ ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వకున్నా బీసీలు తమ శక్తిని చాటారని చెప్పారు. కోర్టు ఆదేశాలను చూపి సర్పంచి ఎన్నికలు జరిపిన కాంగ్రెస్ అబాసుపాలైందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించమని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం రిజర్వేషన్లపై సముచిత నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలను పార్టీలు మళ్లీ మోసం చేస్తే, శాశ్వతంగా కనుమరుగవుతాయని ఆయన హెచ్చరించారు. త్వరలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ పై చర్చించేందుకు ఈనెల 27న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు పి సతీష్, అరుణ్, బాలకృష్ణ, బోయ గోపి, శ్రీకాంత్, రాజ్ కు, యశ్వంత్ రావు, రాములు, నాగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి ముగింపు ఉత్సవాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని వాజ్పేయి శత జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలను త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా ఫౌండర్ నూనె బాలరాజ్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ.. ఈ వేడుకలను నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలోని సర్దార్ పటేల్ ఆడిటోరియంలో ఈనెల 23న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా అటల్స్ విజన్ ఇండియా రిజల్ట్ ఫర్ ప్రోగ్రెసివ్ నేషన్ పేరిట పుస్తకాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకంలో దేశవ్యాప్తంగా వివిధ రీసెర్చ్ స్కాలర్స్ అటల్ జీ పై రాసిన వ్యాసాలలో, ఉత్తమమైన వ్యాసాలను పుస్తక రూపంలో ఆవిష్కరిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శరత్ ,సంజయ్, క్రాంతి, మురళి రాగూర్, శరత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

# అధికారులు మబ్బు నిద్ర వదలండి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## వనస్థలిపురం రైతు బజార్ ప్రధాన రహదారిని పునఃనిర్మించండి

## వ్యాపారులు, కాలనీల వాసులతో కలిసి కార్పొరేటర్ కళ్లెం నిరసన ర్యాలీ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం రైతు బజార్ ప్రధాన రోడ్డును పునఃనిర్మించడానికి గత 15 రోజుల క్రిందట త్రవ్వి వదిలేశారని వ్యాపరులు, స్థానికుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు మొద్దు నిద్రను వీడి రోడ్డును త్వరితగతిన పునఃనిర్మించాలని కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. రోడ్డు పునఃనిర్మాణం పట్ల జాప్యానికి నిరసనగా స్థానిక వ్యాపారులు, కాలనీల వాసులతో కలిసి కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి వనస్థలిపురం సుష్మాచౌరస్తా నుండి రైతు బజార్‌వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వనస్థలిపురం రైతు బాజర్ ప్రధాన రోడ్డు త్రవ్వి అలాగే వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారని, రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందన్నారు.అద అదే విధంగా భారీ వర్షాల మూలంగా తీవ్ర నష్టం జరిగిన హయత్‌నగర్ - ఇంజాపూర్ రోడ్‌ను కూడా ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అన్నారు. ఈ రహదారి పరిస్థితి కారణంగా తరుచూ వాహనాలు చెడిపోవడం, పెరిగిన దుమ్ముతో పిల్లల నుండి పెద్దల వరకు అందరికి ఆరోగ్య సమస్యలు రావడం ప్రజలకు అదనపు భారమైందన్నారు. ఈ రెండు రోడ్లు నాగార్జునసాగర్ హైవేకు కిలకమైన సర్వీస్ రోడ్లని, రోజుకు వేలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గాలను ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడం అనేది ప్రజలపై నేరుగా భారాన్ని మోపినట్లే అన్నారు. వెంటనే ఈ రోడ్లకు సంబందించి పునఃనిర్మాన పనులు ప్రారంభించాలని జిహెచ్‌ఎమ్‌సి అధికారులకు ఈ సందర్భంగా కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ ఇన్‌చార్జ్, మేడ్చల్ జిల్లా ప్రభారీ సామ రంగారెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూతి శ్రీనివాస్, వనస్థలిపురం బిజెపి డివిజన్ అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్, నాయకులు నాయికి శ్రీకాంత్‌రెడ్డి, వాసు చౌదరి, అరుణ్‌జోగి తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డు ఉద్యోగుల పెన్షన్ సవరణలో కేంద్ర ప్రభుత్వ జాప్యంపై రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నాబార్డ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో లంచ్‌బ్రేక్‌లో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. నాబార్డు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ సవరణలో జరుగుతున్న ఆలస్యంపై రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ అధ్యక్షులు పి.మోహనయ్య పేర్కొన్నారు. 1నవంబర్2017వరకు పదవీవిరమణ చేసిన నాబార్డు నియామక పెన్షన్ సవరణ చేయాలని కోరారు. భారత ప్రభుత్వం ఆమోదం పొందిన కుటుంబ పెన్షన్ సవరణను అమలు చేయడం,కుటుంబపెన్షన్ పై ఉన్నగరిష్ట పరిమితిని తొలగించడం జరగాలని కోరారు. 20సంవత్సరాల సేవ అనంతరం పూర్తి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అసోసియేషన్ సెక్రటరీ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ తె లంగాణ, ఆంధ్రా ఉద్యోగులను ఒక యూనిట్‌గా తీసుకోవడం జరిగిందని ,380-400మంది పెన్షనర్లు ఉంటారని తెలిపారు. ఉద్యోగుల పెన్షన్ ఫండ్ నుండే పెన్షన్ చెల్లించవచ్చునని ,ప్రభుత్వంపై భారం ఉండదలని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలు అన్నింటిలో పెన్షనర్లకు తమ పెన్షన్ హక్కును




అందుతున్నాయని అన్నారు. కానీ నాబార్డ్ ను కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే జనవరి 5న పార్లమెంట్ ఎదుట ధర్నా చేస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటేశ్వర్ రావు, ఎం. మధుసూదన్, టి.రాందాసు, మొహసన్ అనురాధ తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# అమ్మ ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## మైసమ్మ అమ్మ వారి దర్శన సందర్భంలో డా. దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మైసమ్మ తల్లి అమ్మ వారిని యాదవ జెఏసి ఛైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతిసమాజం ఏర్పాటు కావాలని ఈ సందర్భంగా అజయ్‌కుమార్ యాదవ్ అమ్మ వారిని వేడుకున్నారు. అమ్మ వారిని దర్శించుకున్న వారిలో యాదవ జెఏసి రాష్ట్ర కార్యదర్శి బోయిని మహేష్ యదవ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లంకం గోపాల్ యాదవ్, ఆలయ కమిటి ధర్మకర్త బుడుగు శ్రీనివాస్ యాదవ్, ఆలయ పూజారి బంగారయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైదేహినగర్‌లో రక్త దాన శిబిరం

## అడిషనల్ డిసిపి గాదరి మనోహర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజాతీయ రైతు దినోత్సవం సంద ర్భంగా మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదానం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు క్యాంపుకు హాజరుకావాలని కోరుతు అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్ హైదరాబాద్ గాదరి మనోహర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైదేహినగర్ రోడ్ నెంబర్ 3/5 పార్క్ లో నిర్వహించే ఈ రక్త దాన శిబిరంలో యువత, విధ్యార్థులు, మేధావులు, ఉద్యోగులు పాల్గొని రక్త దానం చేయాలని ఈ సందర్భంగా చేపూరి శంకర్ కోరారు. కార్యక్రమంలో మిషన్ బగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ,సందీప్ పాల్గొన్నారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా గోజు శ్రీ లక్ష్మి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ది గోజు శ్రీ లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఉత్తర్వులుజారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. తన నియమకానికి సహకరించిన మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్‌చారి, కోశాధికారి అవాంఛమురళి, అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్‌చారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, మహిళా గౌరవాధ్యక్షురాలు సవిత్రి పట్నాల, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బోనాల ఇందిరలకు ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# బీదల బస్తీలో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ బీదల బస్తీలో పర్యటి ంచారు. స్థానికులు బస్తీలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రసాద్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భాషా సాంస్కృతిక శాఖ పుస్తకాల స్టాల్ ప్రారంభం!




తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణసాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దగ్గర నుండి విస్తృతంగా సాహిత్యాన్ని ప్రచురించింది.అరుదైన ప్రసిద్ధ రచయితల పుస్తకాలను, అన్ని జిల్లాల చరిత్రలను ప్రచురించింది.ఈపుస్తకాలు 38వ బుక్‌ఫెయిర్‌లో పాఠకులకు ,సాహితీప్రి యులకు అందుబాటులో ఉన్నాయి. ఈ స్టాల్‌ను భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# 'ఇట్లు మీ సిరి...' కవిత్వం ఆవిష్కరణ!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వంశీ -సుధ విజ్ఞానపీఠం ,త్యాగరాయగానసభ సంయక్త ఆధ్వర్యంలో 'ఇట్లు మీ సిరి'- కవితాసంకలనాన్ని త్యాగరాయ గానసభలో ఆవిష్కరించారు. కవయిత్రి శ్రీపేరి రాసిన మొదటి పుస్తకం ఇది. ఆచార్య వెలుదండ నిత్యానందరావు(వీసీ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కవిత్వాన్ని ఆవిష్కరించారు. కళారత్న డా.వోలేటి పార్వతీశం సభాధ్యక్షత వహించారు.తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, సినీ గేయ రచయిత మౌనశ్రీమల్లిక్, బూరుగుపల్లి వ్యాసకృష్ణ, జ్యోతి వలభోజు అతిథులుగా హాజరయ్యారు. శిరోమణి డా.'వంశీ'రామరాజు , శైలజ సుంకరవల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# 'భక్తప్రహ్లాద' పద్యానాటక ప్రదర్శన నేడు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణప్రభుత్వం చలన చిత్ర అభివృద్ధిసంస్థ ఎఫ్‌డీసీ సౌజన్యంతో పద్యానాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆదివారం డిసెంబర్ 21రాత్రి 8గంటలకు కార్మికనగర్(బోరబండ) ఓంనగర్ సీతారామాంజనేయ దేవస్థానంలో ఈ ప్రదర్శన ఉంటుంది. రామకోటి నాటక సంస్థ(కేపీహె చ్‌బీకాలనీ)వారిచే భక్తప్ర హ్లాద -భక్తిరస పౌరాణిక పద్యనాటక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. హిరణ్యక శివుడుగా యం.అర్జునరావు నటిస్తున్నారు. బీఎల్‌రాం, యం.శ్రీనివాస్ ,ఏడుకొండలు, బి.నారాయణస్వామి, చక్రవర్తి, గురునాథాచారి, పొన్నాడ ఆంజనేయులు, యస్‌జిచారి సురభివెంగమాంబ -నటీనటులు.భాస్కర్, అనిల్, పరమేశ్వర్-సాంకేతిక వర్గం. యం.అర్జున్ రావు దర్శకత్వం వహిస్తున్నారు.

# దశల వారీగా ప్రతి కాలనీ సమస్యలు పరిష్కరిస్తా-డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## వైదేహినగర్‌లో సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో 83 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో సమస్యలను దశల వారీగా పరిష్కరించి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పోరేటర్ ను కాలనీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, అదనపు కార్యదర్శి ఆదినారాయణ, సహాయ కార్యదర్శి నామా కోటేష్, జంగారెడ్డి, రామచంద్రగౌడ్, కోశాధికారి శివరాంప్రసాద్, కల్చరల్ సెక్రటరీ సురేష్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రామ్మోహన్‌చౌదరి, రాజేష్ స్వామి, తిరుపతయ్య, శ్రీధర్ శ్యామ్‌రావు, డాక్టర్ దాజగోపాల్, ఎక్స్ సెక్రటరీ అప్పారావు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రసిడెంట్ సిహెచ్. మల్లేశం, ప్రధాన కార్యదర్శి విప్పా వెంకట్, కోశాధికారి జయరామక్రిష్ణ, పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రావు, శ్రీధర్‌రావు, భూపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సుధీర్, విజయ్, శ్రీనివాసరావు, సురేష్‌కుమార్, లలిత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# మేడిబావి (ఢేడ్‌లాక్) బూత్ బంగ్లాను కూల్చివేతను పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: మేడిబావిలోని గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత బంగ్లాలో ఏదో శక్తి ఉందన్న వదంతులతో స్థానిక ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు లోనయ్యారు. ఈ అంశంపై ప్రజల నుంచి పలుమార్లు వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోనికి తీసుకున్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు కొన్ని నెలల క్రితం ఆ బంగ్లా యజమానితో ప్రత్యక్షంగా చర్చలు నిర్వహించారు. అదే కాకుండా ఆ బంగ్లా వద్ద మురుగు నీరు చేరడం చాలా మంది స్థానికులు చెత్త వేయడం వల్ల చెత్త పేరుకుపోతుంది అని సంబంధిత బంగ్లా యజమానికి వివరిస్తే ఆ బంగ్లా యజమాని కూల్చివేతలు మొదలు పెట్టారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో సద్గురు శ్రీ శివానంద మూర్తి జయంతి కార్యక్రమం

## హాజరుకావాలని కోరుతు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో శ్రీనివాసపురం కాలనీ వెల్ఫేర్ అసోసియషన్ – వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో సద్గురు శ్రీ శివానందమూర్తి జయంతి కార్యక్రమం జరుగనుంది. ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రికను వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డికి వనస్థలిపురం భక్త సమాజం, శ్రీనివాసపురం వెల్ఫేర్ అసోసియేసన్ ప్రతినిధులు అంద చేశారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరు కావాలని వారు కార్పోరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మాచార్య సుగ్గున శ్రీరాములు, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.టి ప్రసాద్, శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులు పి. గోపాల్‌రెడ్డి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి, పాల్గొన్నారు. జయంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ విజయదుర్గ మహిళా మండలి వారిచే శ్రీ లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం, సాయంత్రం 6 గంటలకు సద్గురు శివానంద మూర్తి పై పద్యబంధ కవి శ్రీ అన్నమరాజు ప్రభాకర్‌రావు చే స్మారకోపన్యాసం, సాయంత్రం 7 గంటలకు వనస్థలిపురం భక్త సమాజం వారి 2026 సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాసురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. గోపాల్‌రెడ్డి, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కోరారు.

# 6-విజయబండారు, యువ రచయితలతో కలసి...6ఏ-లేఖిని సంస్థ రచయిత్రులు అందుబాటులో హస్మిత, లేఖిని ప్రచురణలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃబాగా పాపులర్ అయిన పుస్తకాలతో పాటు ఆ పుస్తకాలు రచనలు చేసిన రైటర్స్ మనకు బుక్‌ఫెయిర్‌లో పరిచయం అయ్యే అవకాశం కన్పిస్తుంది. ముఖ్యంగా నేటితరం రచయిత్రులు బుక్‌ఫెయిర్‌లో నేరుగా పాఠకులతో కలిసే అవకాశం కన్పిస్తుంది! సంచలనం సృష్టిస్తున్న– స్వయం సిద్ధ, యోధ, పరిష్కృత, అలల అంతరంగాలు..తదితర పుస్తకాలు హస్మిత ప్రచురణలు 362 స్టాల్లో లభ్యమవుతున్నాయి.విజయబండారు ఈ పుస్తకాలను పర్యవేక్షిస్తున్నారు. యువ రచయితలు కూడా ఈ స్టాల్లో తమ రచనలను అందుబాటులో ఉంచారు.అంకం సుమిత్ర, లౌశిక్ తేజా,సుశ్మిత మానస,సత్యం,సిద్ధు యువరచయితలు తమ పుస్తకాలను సాహిత్యానికి పరిచయం చేస్తున్నారు.269స్టాల్లో లేఖిని రచయిత్రులు సంఘం ఆధ్వర్యంలో సుమారు 70 మంది రచయిత్రులు రచనలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 150 మంది రచయిత్రుల పుస్తకాలను ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు నిర్వాహకులు . ఈ స్టాల్లో అత్తలూరి విజయలక్ష్మి,చెంగల్వల కామేశ్వరి, రేణుక అయోల, సంధ్యాకన్వంత పుస్తకాలు ఉన్నాయి. ఈమేరకువారు మేజర్‌న్యూస్‌తో తెలిపారు.



# సాహిత్యంలోకి కొత్త కెరటాలు...!!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఇందిరాపార్కు వద్ద గల ఎన్టీఆర్‌స్టేడియంలో జరుగుతున్న బుక్ ఫెయిర్‌లో యువ రచయితల రచనలు సందడి చేస్తున్నాయి. సాహిత్యంలోకి కొత్తనీరు, కొత్తకెరటాలను సృష్టిస్తున్నాయనడానికి ఈ పుస్తకప్రదర్శనలు కన్పిస్తున్న పుస్తకాలే సాక్ష్యంగా ఉన్నాయి...!! అచ్చంగా తెలుగు ప్రచురణలు 8యేళ్ళల్లో సాహితీప్రపంచానికి విలువైన పుస్తకాలను అందించామని రచయిత్రి పద్మిని భావరాజు(స్టాల్‌నెంబర్ 151) పేర్కొన్నారు.యువ రచయిత్రులు జ్యోతి యర్రంశెట్టి , చిత్రలేఖ మామిడిశెట్టి తమ రచనలను ఈ స్టాల్లో అందుబాటులో ఉంచామన్నారు. బీసీసీఈ –బీసీ సాధికారత సంస్థ స్టాల్ నెంబర్ 193లో తమ సంస్థ ప్రచురించిన 26పుస్తకాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. సామాజిక సంస్కరణలకు దోహదపడిన సంస్కర్తల చిరు పరిచయాలతో కూడిన పుస్తకాలను ఉద్యమకారులకు ఉపయుక్తంగా తయారు చేసి ఉంచామని నిర్వాహకుడు,కవి ఇంద్రవెల్లి రమేశ్ తెలిపారు. 'అన్వీక్షికి'– స్టాల్ 167లో యువ రచయితల పుస్తకాలు సంచలనంగా మారాయి. ఫేస్‌బుక్‌లో పాపులర్‌అయిన రచనలను పుస్తకాలుగా తీసుకువచ్చారు రచయితలు. పులస(27 ఫిక్షన్ కథలు–షరీఫ్ మీనన్, వెంకట్ సిద్ధారెడ్డి ఐదోపుస్తకం 'సోల్ సర్కస్' 13 కథల పుస్తకం, భువన్ మొద టిపుస్తకం 'గులాబి'నవల యువపుస్తక ప్రియులను అలరించనున్నాయి. ఈమేరకు రచయితలు మేజర్‌న్యూస్‌తో తమ అనుభవాలను పంచుకున్నారు. తార్నాక రచయితల సంఘం ఆధ్వర్యంలో సుమారు 10మంది రచయితలు స్టాల్‌ను ఏర్పాటుచేసారు. రావు చెలికాని, సంచలన రచయిత్రి లక్కరాజు నిర్మల రచనలు అందుబాటులో ఉన్నాయి.కే.హన్మంతరావు, అభిరామ్ యువ రయితల పుస్తకాలు ఈ స్టాల్లో ఉన్నాయి.

# ప్రభుత్వ పాఠశాలలో విండోస్ కి, డోర్స్‌కి ఉచితంగా మరమ్మతులు

## శ్రమదానం చేసిన ఫెవికాల్ క్లబ్ టీమ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రభుత్వ పాఠశాలల శ్రమధాన్ వాళ్లకి 150 టవర బోల్స్ రింగ్ టవర్ బోల్స్ విండోస్ కి డోర్స్‌కి ఉచితంగా మరమ్మతులు నిర్వహించారు. కార్యక్రమానికి కార్పోరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేముల జైపాల్‌రెడ్డి ఎల్బీనగర్ ఫెవికాల్ క్లబ్ ప్రసిడెంట్, బిటి ప్రసాద్ హయత్‌నగర్ ఫెవికాల్ కల్బ్ ప్రసిడెంట్, మహమూద్ పాషా హస్తినాపురం ఫెవికాల్ క్లబ్ ప్రసిడెంట్, రవికిరణ్ దిల్‌సుఖ్‌నగర్ ఫెవికాల్ క్లబ్ ప్రసిడెంట్, సత్యనారాయణరెడ్డి ఫెవికాల్ కంపెనీ మేనేజర్, సురేందర్‌రెడ్డి ప్లంబింగ్ ఇన్‌చార్జ్, నరేందర్ బాలాపూర్ ప్లంబింగ్ ప్రసిడెంట్, ఫెవికాల్ క్లబ్ మెంబర్స్ అందరు కలిసి ఉదయం నుంచి విండోస్ కి, డోర్స్‌కి, టవర్ బోర్డ్స్ ఇంజుసులు ఫిటింగ్ చేశారు. దాదాపు 30 మంది టీమ్ శ్రమదానం చసి పాఠశాలలో అన్నిరిపేర్లు చేశారు. ప్లంబింగ్ వర్క్స్, టాప్స్ లీక్ అవుతుంటే కొత్త టాప్స్ వేశామని ఎల్బీనగర్ ఫెవికాల్ ఎల్బీనగర్ క్లబ్ అధ్యక్షుడు వేముల జైపాల్‌రెడ్డి తెలిపారు.



# 'ప్రతి ఇల్లు గ్రంథాలయం కావాలి'



## మంత్రి జూపల్లి

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ప్రతి ఇల్లు గ్రంథాలయం కావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు బుక్‌ఫెయిర్ ప్రారంభోత్సవంలో చెప్పడం విశేషం. ఇంటికి పత్రికలు తెప్పించుకోవడం, మంచి పుస్తకాలను కొనడం అనేది ఎవరి బాధ్యతవారిదేనని గుర్తుచేసారు. అదేవిధంగా నూతనంగా గెలిచిన గ్రామసర్పంచ్‌లు గ్రామాల్లో,పంచాయితీల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవాలనడం నిధులు సమకూరుస్తామని కాదని, మనుషుల ఆలోచనల్లో మార్పు వస్తే సమాజంలో మార్పు సాధ్యమని గ్రంథాలయాలను ఏర్పాటుచేసుకోవడంలో నూతన సర్పంచులు ముందుకు రావాలనడం మంత్రి చెప్పిన ఆచారణ యోగ్యమైన అంశంగా చెప్పవచ్చు. ఆత్మపరిశీలన ,స్ఫూర్తి ఇచ్చేపుస్తకాలను చదవడం వల్ల మనుషుల జీవితాల్లో మార్పు,సమాజంలో చైతన్యం వస్తుంని మంత్రి చెప్పడం విశేషం. డ్రగ్స్, దురలవాట్లకు దూరంగా యువత వుండాలని సూచిస్తూ కల్చరల్ సలహామండలి సూచలన మేరకు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్యాచరణ ద్వారా యవతలో చైతన్యం తీసుకువస్తా మన్నారు. నిరక్షరాస్యత లేని తెలంగాణ కావాలంటే చదువుకున్న వారు తమ పేరెంట్స్‌ను అక్షరాస్యులను చేసే బాధ్యతను తీసుకోవాలని మంత్రి సూచించారు!!

## హయత్ నగర్ చరిత్రను కనుమరుగు చేసే కుట్ర



హయత్ నగర్, మేజర్ న్యూస్: 54 మండలాలకు తాలూకాగా ఉన్న హయత్ నగర్ చరిత్రను కనుమరుగు చేసేలా కుట్ర చేస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు, హయత్ నగర్ వాసు జనిగె విష్ణువర్ధన్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల శ్రేయస్సు కోసం హయత్ నగర్ ఉనికి లేకుండా చేయడం బాధాకరమన్నారు. లెక్చరర్స్ కాలనీ, హై కోర్టు కాలనీ పేరుతో డివిజన్లు చేస్తూ హయత్ నగర్ ను విడగొడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే హయత్ నగర్ ను విడగొట్టాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శనివారం లింగంపల్లిలోని బాపునగర్‌లో జరిగిన ఈ పోటీలలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జంట సర్కిళ్లు శేరిలింగంపల్లి,చందానగర్ సర్కిల్ పరిధిలోని 35 కాలనీలకు చెందిన 75 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ముగ్గులు పరిశుభ్రత, ఆరోగ్యం, సంస్కృతి ప్రతీకలని తెలిపారు. పోటీలలో విజేతల ఎంపికలో ఉమా చంద్రశేఖర్ మరియు విజయలక్ష్మి జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు కస్తూరి,తన్వీర్ బేగం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ ,చంద్రశేఖర్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ గ్రాడ్యుయేట్లకు శ్రీ సత్యసాయి సంస్థల ఉచిత ఉపాధి శిక్షణ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ మరో అద్భుతమైన ఉపాధి ఆధారిత ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రకటించాయి.ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో డేటా ఇంజినీరింగ్ రంగంలో 100 మందికి పైగా అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి విజయవంతంగా ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.అదే స్ఫూర్తితో, ఇప్పుడు కామర్స్, ఫైనాన్స్ గ్రాడ్యుయేట్ల కోసం ఈ ప్రత్యేక కోర్సును ప్రారంభించామన్నారు.ముఖ్యంగా కార్పొరేట్ రంగం, సీఏ సంస్థలలో తమ కెరీర్‌ను ప్రారంభించాలనుకునే ఎం.కామ్,ఎంబీఏ ఫైనాన్స్ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అయితే ప్రస్తుతం సీఏ, సీఎంఎస్ వంటి వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న వారు ఈ శిక్షణకు అర్హులు కాదన్నారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ శిక్షణలో కార్పొరేట్ అకౌంటింగ్,బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్,పని ప్రదేశంలో నైతిక విలువలు,ఇంటర్వ్యూలను ఎదుర్కొనే మెళకువలను నేర్పిస్తారన్నారు.ఐటీ,ఐటీఈఎస్, కార్పొరేట్ సేవా రంగాల్లోని ప్రారంభ స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులను సిద్ధం చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ వేదికగా జనవరి 2026 మొదటి వారం నుంచి నూతన బ్యాచ్ ప్రారంభం కానుందని వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 24,2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

## అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అయ్యప్ప ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరిపై స్వామి అయ్యప్ప దయ ఉండాలని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆకాంక్షించారు. శనివారం మౌలాలి డివిజన్ అండాల్ నగర్ లోని నాగదేవత ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భం గా ఆయన స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. నిర్వాహకులు మైనంపల్లి హన్మంతరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, మౌలాలి, మల్కాజిగిరి, గౌతంనగర్ డివిజన్ ల అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ , జీడి. సంపత్ గౌడ్, గ్యార ప్రవీణ్, సీనియర్ నాయకులు వెంకటేష్, సత్యనారాయణ, వకీల్ సలీమ్, మైముదాబేగం తదితరులు పాల్గొన్నారు.




## ప్లాట్ల పేరుతో మోసపోతున్న వారికి విజ్ఞప్తి

**దివ్య శక్తి చేతిలో కీలుబొమ్మలం**

**19-12- 20 25 శుక్రవారం నుండి 31-12- 2025 బుధవారం వరకు**



కుత్బుల్లాపూర్ మండలం, నిజాంపేట గ్రామ సర్వే నంబర్ 100లో ఒకటి నుండి 56 ప్లాట్ మరియు 27 గుంటల భూమి గురించి.

1987 లేఔట్ ప్రకారం ప్లాట్ తీసుకొని వారు ఒకటి నుండి 56 ప్లాట్స్ మరియు 27 గుంటల భూమిలో దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమ మార్గంలో ఇళ్లు నిర్మించుకొని ఉన్నవారు దయచేసి మీరు గమనించగలరు.

1987 లేఔట్ ప్రకారం కాకుండా ఇతరులచే దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఇబ్బంది పడుతున్నారు. అయితే మీరు ఇప్పటికైనా మంచి మనసుతో ముందుకు వచ్చి 1987 రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారితో ప్లాట్లు కొనుగోలు చేసుకోగలరు.

ఇదే 100 సర్వే నంబర్ లో అక్రమ దారుల వద్ద ఫ్లాట్లు కొనుగోలు చేసుకుని అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ రీతిలో కొన్న వారు ప్లాట్ నెంబర్ 1, 2, 3, 4, 18, 21, 23, 24, 25, 26, 27, 28, 34, 35, 36, 37, 38, 41, 50, 52, 53, 54, 55, 56 తోపాటు 27 గుంటల భూమిని (ఉమా చౌదరి) కబ్జా చేశారు. అదేవిధంగా నర్సింలు, సుష్మ, గోపాలకృష్ణారెడ్డి, హర్షవర్ధన్, శ్యామ్, హనుమంతు, పార్వతమ్మ, లింగమయ్య, దొబ్బ మల్లేష్ మరియు ఇతరులు కూడా ప్లాట్లు కబ్జా చేసిన వారిలో ఉన్నారు.

**మీరు రాజీ మార్గంలో ముందుకు రావాలని ప్రార్థన**

దయచేసి 35 ఏళ్ల పోరాటానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేస్తున్నాం

100 సర్వే నెంబర్ ఆసలైన ఓనర్లను కాపాడాలని 1987 ప్లాట్ల బృందం విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇట్లు

మీ మక్కపాటి చంద్రశేఖర రావు

# హైటెక్స్‌లో హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ షురూ

## • చిన్నారుల సందడికి చిరునామా • లెర్నింగ్ జోన్స్, టాలెంట్ షోస్..మరెన్నో



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నగరంలో హైటెక్స్ వేదికగా హైదరాబాద్ కిడ్స్‌ఫెయిర్ (హెచ్‌కెఎఫ్ 2025) శనివారం నాడు ప్రారంభమైంది. మాదాపూర్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హాల్ -1లో కొలువుదీరిన ఈ రెండు రోజుల ఫెయిర్ చిన్నారుల సందడితో కళకళలాడింది. లెర్నింగ్, ఇంటరాక్టివ్, అడ్వెంచర్ జోన్స్, టాలెంట్ షోస్, రోబోటిక్స్ వర్క్‌షాపులు, క్లైంబింగ్ వాల్, మరెన్నో ప్రదర్శనలు..కార్యక్రమాలతో ఆకట్టుకుంది. హైటెక్స్ బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్‌తో పాటు ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ మార్కెటింగ్ హెడ్ సూర్య వర్కోలు , శ్రీక ఇంటర్నేషనల్ మైక్రో ప్రీ స్కూల్ అడ్మిషన్స్ హెడ్ దుర్గం సంధ్య తదితరులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ శ్రీకాంత్ మాట్లాడుతూ, హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ - 18 ఎడిషన్ భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన పిల్లల ఎక్స్‌పోలలో ఒకటిగా ఎదిగింది. వినోదం, విద్య, సృజనాత్మకత, ఫిట్‌నెస్, కుటుంబ వినోదం అన్నింటినీ సమతుల్యం చేసే వేదిక ఇది," అంటూ వివరించారు. 21వ తేదీ రాత్రి 8 గంటలకి వరకు కొనసాగే ఈ ఫయిర్‌కు 25,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉండగా 50కి పైగా ఎగ్జిబిటర్లు పాలుపంచుకుంటున్నారని వివరించారు. ఆకర్షణలెన్నో...న్యూట్రిషన్, విద్య, లైఫ్‌స్టైల్, బొమ్మలు, పుస్తకాలు, హాబీలు తదితర విభిన్న విభాగాలకు చెందిన అనేక ఉత్పత్తులు, సేవలు ఈ ఫెయిర్‌లో ప్రదర్శించారు. ప్రత్యేక ఆకర్షణగా కిడ్స్ బిజినెస్ కార్నివల్ (రెండో ఎడిషన్) లో భాగంగా 60 మందికి పైగా చిన్నారుల వ్యాపారవేత్తలు తమ ఆలోచనలు, ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. హెచ్‌కెఎఫ్ 2025లో పిల్లల కోసం అనేక ఆకర్షణీయమైన ఇంటరాక్టివ్ జోన్లు, జిగిల్ మగ్- జంగిల్ థీమ్‌తో కిడ్స్ రన్, ప్లే గ్రౌండ్ కన్‌స్ట్రక్షన్స్ నిర్వహించే కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్ జోన్, గేమాలజీ జోన్ లో నాన్ డిజిటల్ గేమ్స్, లీప్ రోబోట్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ వర్క్‌షాపులు, చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేషన్ యాక్టివిటీ, క్రెగ్ స్టూడియో నిర్వహించే క్లైంబింగ్ వాల్ వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక సాహస ప్రేమికుల కోసం క్లిఫ్ ఇన్ - అడ్వెంచర్ జోన్లో జిప్‌లైన్, ఆర్చరీ, డార్ట్ షూటింగ్ వంటి సాహస ప్రదర్శనలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఇతర ముఖ్య ఆకర్షణల్లో ఆర్ట్ క్రాఫ్ట్ జోన్, అమేయా గేమ్స్ నిర్వహించిన పజిల్ జోన్, ఇన్ ఫ్లేటబుల్స్, వీడియో గేమ్స్‌తో కూడిన ఫన్ గేమ్ జోన్, పాఠశాలలు నిర్వహించే ఉచిత యాక్టివిటీ సెషన్లు చిన్నారుల సృనాత్మకతకు అద్దం పట్టాయి.

## అయోధ్య రామయ్యను దర్శించుకున్న ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య రామ మందిరాన్ని, హనుమాన్ మందిరాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి, ఐవిఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న, పెద్ద కొడుకు ఉప్పల సాయి కిరణ్, కోడలు శర్వరీ, చిన్న కొడుకు ఉప్పల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదినుంచి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

### తిరుపతి తరహాలో వైకుంఠ ఉత్సవాలను సిద్ధం చేస్తున్నాం-దేవస్థానం వ్యవస్థాపక ట్రస్టీ ఎస్.టి.చారి-ఎస్. శేషాచార్యులు.....

### వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపట్ల బి.ఆర్.ఎస్. నేతల ఆగ్రహం.....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగ నాథస్వామి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను ఈనెల 30వ తేదినుంచి జనవరి,3వ తేదివరకు భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపక ట్రస్టీ ఎస్.టి. చారి,నిర్వాహకులు ఎస్. శేషాచార్యులు,ప్రతినిధులు బద్రీనాథ్‌చార్యులు,అర్చకులు శ్రీనివాస రంగనాథచార్యులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి తిరుపతి తరహాలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను భారీ ఏత్తున వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 30వ తేదిన తెల్లవారు జామున ఐదు గంటలకు ఆలయంలో గరుడ వాహనంపై శ్రీమన్నారాయణుడు (రంగనాథుడు) ఉత్తర ద్వారంనుంచి భక్తులకు దర్శనమిస్తాడని వారు తెలిపారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి దర్శనం ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు,జనవరి 3వ తేదిన నమ్మాళ్వార్ పరమపద ఉత్సవం, జనవరి,14వ తేదిన భోగి పండుగ,గోదా రంగనాథస్వామిల కళ్యాణం,జనవరి,16వ తేదిన గోదా అమ్మవారి కరినోము ఉత్సవాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా శనివారం జియాగూడలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైకుంఠ ఏకాదశి పండుగకు సంబంధించిన ఏర్పాట్ల గురించి ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బోహిని దర్శన్,జి. శంకర్ యాదవ్,కుల్సుంపురా డివిజన్ ఇన్‌ఛార్జి ఏ.సి.పి. ఎస్. సుదర్శన్, కుల్సుంపురా ఇన్‌ఛార్జీ ఇన్‌స్పెక్టర్ మహేందర్,టి.ఆర్.ఎస్. నేతలు ఠాకూర్ జీవన్‌సింగ్,యాద శ్రీనివాస్ గుప్తా, బి.జె.పి. నేత శివకుమార్ యాదవ్ తదితరులతో ఎస్.టి. చారి,ఎస్.శేషాచార్యులుకల్సి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల బ్రోచర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ,నిర్వాహకులు, కార్పొరేటర్లు మాట్లాడుతూ ఇక్కడి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను తిలకించేందుకు జంట నగరం,శివారు ప్రాంతాలనుంచియేగాక తెలంగాణ రాష్ట్రంతోపాటు దక్షిణాది ,ఉత్తరాది రాష్ట్రాలుంచికూడ లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారని,భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా బల్దియా,ఆర్.అండ్ బి.,జలమండలి,విద్యుత్,పోలీసు శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. కుల్సుంపురా డివిజన్ ఇన్‌ఛార్జి ఏ.సి.పి. ఎస్. సుదర్శన్ ప్రసంగిస్తూ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా భారీగా పోలీసులను మోహరిస్తున్నట్లు, ఆలయ ప్రాంగణంవద్ద ప్రత్యేకంగా మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి, తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆలయ ప్రాంగణం పరిసరాలన్ని సి.సి.కెమెరాలు పనిచేస్తాయని,ఆలయ ప్రాంగణం లోపలకూడా ప్రత్యేకంగా షీ టీమ్ బలగాలతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం హాయంలో వైకుంఠ ఉత్సవాల ఏర్పాట్లకు ప్రభుత్వంద్వారా అన్ని ఏర్పాట్లు చేపట్టేదని,ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహారిస్తుందని బి.ఆర్.ఎస్. సీనియర్ నేతలు ఠాకూర్ జీవన్‌సింగ్,యాద శ్రీనివాస్ గుప్తాలు విమర్శించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్. అండ్ బి. అధికారులు తెలిపారు. భక్తులకు తాగునీటికి ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పెద్ద మొత్తంలో తాగునీటి ప్యాకెట్లను ఆలయ ప్రాంగణంవద్ద కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జల మండలి అధికారి తెలిపారు. విద్యుత్‌కు ఏమాత్రం అంతరాయం కలుగకుండా తమ సిబ్బంది నిరంతరం దగ్గర ఉండి ,అన్ని ఏర్పాట్లు చేపడుతుందని,అదనంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లనుకూడా అందుబాటులో ఉంచుతుందని విద్యుత్ శాఖ అధికారి తెలిపారు. జియాగూడ ప్రధాన రోడ్డులో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో, ఈ మార్గంలో నడిచే ఆర్టీసి బస్సులను ప్రత్యామ్నాయంగా పురాణాపూల్ చౌరస్తానుంచి కార్వాన్ మీదుగా, బై పాస్ రోడ్డుగుండా ట్రాఫిక్‌ను దారిమళ్లిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసు అధికారి తెలిపారు. ఫైరింజన్‌ను,అంబులెన్స్‌ను,మొబైల్ మరుగుదొడ్లనుకూడ అందుబాటులో ఉంచుతున్నట్లు సంబంధిత శాఖల అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్. సీనియర్ నేత మంతటి నర్సింహ్మా,బి.జె.పి. జియాగూడ డి విజన్ అధ్యక్షులు జగదీశ్ యాదవ్, మాజీ అధ్యక్షులు జె. లక్ష్మీనారాయణ,వినయ్‌కుమార్, కాంగ్రెస్ నేతలు వనోద్ చౌగ్లే,దర్శన్‌కుమార్, ఆనంద్ ముదిరాజ్, మహేష్, నవీన్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, ఆలయ ప్రతినిధులు బద్రీనాథ్ చార్యులు, అర్చకులు శ్రీనివాస రంగనాథచార్యులు పంతులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం భారతదేశంలో ఏక్కడ అమలు కావడంలేదు

### -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భట్టి.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణివంటి కార్యక్రమం భారతదేశంలో ఏక్కడ అమలు జరుగడంలేదని,ప్రభుత్వ పాలన ప్రజలకోసమేనని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం బేగంపేట్‌లోని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి రెండవ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ యావత్ క్యాబినేట్ సహచరులు అంతా కల్సి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి అని,ప్రజల సమస్యలు విని పరిష్కారం చేయడానికి ప్రతి మంగళ,శుక్రవారాలు రెండు రోజులపాటు క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకుని 74శాతం సమస్యలు పరిష్కారం చేయడం గొప్ప విజయమన్నారు. ప్రజావాణి పెట్టడమేకాదు వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో దృష్టి సారించి ఉద్యోగ బృందం ప్రయత్నం చేయకపోతే 74 శాతం విజయం సాధ్యంకాదన్నారు. ఇంకా పరిష్కారం కానీ పైప్‌లైన్‌లు వంటి అంశాలను పరిష్కరించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఏ సంకల్పంతో ప్రజావాణిని ప్రారంభించామో, ఆ లక్ష్యం నెరవేరుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా కొనసాగిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించినవారు ప్రజలకోసం కనీసం ప్రజా భవన్ గేట్లు తెరవనివారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని మాట్లాడడం దెయ్యాలు వేదాలను వల్లిస్తున్నట్లు ఉందని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు.

## టి.ఎన్.జి.వో.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకల సంబరాలు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి గృహకల్పలోని జిల్లా కార్యాలయంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు టిఎన్‌జివో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేన్ (ముజీబ్)లు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. ఎస్.ఎం.హుస్సేనీ ప్రత్యేకంగా డాన్ బాస్కో అనాథ ఆశ్రమానికి చెదిన పిల్లలకు తన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను,నిత్యావసర వస్తువులను అందజేసి,మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం మానవాళికి ప్రేమ,త్యాగం,శాంతిని బోధిస్తుందని, టిఎన్‌జివో కుటుంబం కేవలం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాకుండా,సమాజంలోని నిరుపేదలకుకూడా అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ప్రసంగిస్తూ పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదని, తోటి వారికి సాయం చేయడంలోనే అసలైన సంతోషం ఉందని,డాన్ బాస్కో అనాథ ఆశ్రమ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు. క్రైస్తవ సోదర,సోదరిమణులకు ప్రత్యేకంగా హృదయ పూర్వకంగా క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్ అహ్మద్,నాయకులు ముఖీమ్ ఖురేషి,ఇతర జిల్లా కార్యవర్గసభ్యులు,వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరు కల్సి క్రిస్మస్ పండుగ కేక్‌ను కట్‌చేసి ఒకరినొకరు శుభకాంక్షలు తెలుపుకున్నారు.

# బ్యాంకుల సహకారం ఉంటేనే నేరాలకు కళ్ళెం వేయవచ్చంటూ ఆర్బీఐ గవర్నర్‌కు విన్నవించిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశ ఆర్థిక వ్యవస్థకు,సామాన్యుల కష్టార్జితానికి పెను సవాల్‌గా మారిన సైబర్ నేరాలు,ఆర్థిక మోసాలకు చెక్ పెట్టాలంట ప్రస్తుతం బ్యాంకింగ్ నిబంధనల్లో సమూల మార్పులు అనివార్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లకు ఆక్సిజన్‌లా మారిన "మ్యూల్ ఖాతాల" నియంత్రణలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మరింత కఠినంగా వ్యవహారించాలని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని రిజర్వు బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ఆర్బీ. గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. సైబర్ నేరగాళ్లు అమాయక విద్యార్థులకు,కూలీలకు రూ. 2వేలనుంచి రూ. 5వేలవరకు కమీషన్ ఆశ చూపించి,వారి పేర్లతో బ్యాంక్‌లో ఖాతాలు తెరిపిస్తున్నారని,బాధితులనుంచి దోచుకున్న సొమ్ము క్షణాల్లో ఈ ఖాతాలద్వారానే మళ్ళిస్తున్నారని ఆయన వివరించారు. వీటిని అరికట్టడానికి మ్యూల్ ఖాతాల గుర్తింపునకు ప్రత్యేకంగా "సెంట్రలైజ్డ్ డేటాబేస్"ను ఏర్పాటు చేయాలని ఆర్.బి.ఐ. గవర్నర్‌ను కోరారు. ఖాతాలు తెరిచే సమయంలో బ్యాంకు సిబ్బంది పాటించాల్సిన నిబంధనలను మరింత కఠిన తరం చేయాలని, ముఖ్యంగా ఖాతాదారుడు భౌతికంగా ఉన్నాడా లేదా అని నిర్ధారించుకునేందుకు "జియో వెరిఫికేషన్",లైవ్ వీడియో కెవైసీని తప్పని సరి చేయాలని,దీనివల్ల మ్యూల్ ఖాతాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితుల సొమ్ము కాపాడాలన్న,నేరగాళ్ళను పట్టుకోవాలన్నా బ్యాంకులనుంచి సత్వర స్పందన ఉండాలని ఆర్బీఐ గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఒక్కో బ్యాంకు ఒక్కో ఫార్మాట్‌లో స్టేట్‌మెంట్లు ఇస్తుండడంవల్ల ధర్యాప్తులో జాప్యం జరుగుతుందని, అన్ని బ్యాంకులు ఒకే తరహాలో స్టేట్‌మెంట్లు ఇవ్వాలని,డెబిట్,క్రెడిట్ వివరాలతోపాటు డబ్బు పంపిన/అందుకున్న వారి పూర్తి వివరాలు స్పష్టంగా ఉంటే పోలీసుల ధర్యాప్తునకు కీలకమైన సాంకేతిక ఆధారాలను వెంటనే పంచుకునేలా బ్యాంకులకు ఆదేశాలివ్వాలన్నారు. డైరె క్ట్ సెల్లింగ్,మల్టీలెవల్ మార్కెటింగ్ పేర్లతో జరుగుతున్న పిరమిడ్,పాంజీ స్కీమ్‌లు దేశ ఆర్థిక వ్యవస్థకే ముప్పుగా మారాయని, "ఇంటినుంచే సంపాదన";" పార్ట్ టైమ్‌జాబ్స్ " పేరుతో నిరుద్యోగులు,గృహిణులను మోసగిస్తున్న ఇలాంటి సంస్థలపై ఈ.డి.,సి.బి.ఐ.వంటి కేంద్ర ధర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ లేవనెత్తిన పలు అంశాలు ,సమర్పించిన మూడు వేర్వేరు లేఖలపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తగిన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నగర అదనపు సి.పి.(క్రైమ్) ఎం. శ్రీనివాసులు, సి.సి.ఎస్. డి.సి.పి.శ్వేత,సైబర్ క్రైమ్స్ డి.సి.పి. వి. అరవింద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బేల్ ట్రీ హెూటల్స్ కిచెన్ సెక్షన్ ను ప్రారంభించిన 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా!



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ఆతిథ్య రంగ సంస్థ 'బేల్ ట్రీ హెూటల్' తన సేవలను మరింత విస్తరిస్తూ, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన నూతన కిచెన్ విభాగాన్ని ఘనంగా ప్రముఖ సినీ నటి, 'కుంభమేళా' ఫేమ్ మోనాలిసా శనివారం ఉదయం ప్రారంభించారు. హెూటల్ యాజమాన్యం మరియు సిబ్బంది మోనాలిసాకు ఘనస్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె కిచెన్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హెూటల్ పరిసర ప్రాంతాలు అభిమానుల కోలాహలంతో కిక్కిరిసిపోయాయి. కిచెర్ష్ ను ప్రారంభించిన అనంతరం మోనాలిసా మాట్లాడుతూ.. 'బేల్ ట్రీ హెూటల్ కిచెన్ విభాగం చాలా శుభ్రంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండటం సంతోషంగా ఉంది. ఆహార ప్రియులకు ఇక్కడ అద్భుతమైన రుచులు అందుతాయని నాకు నమ్మకం ఉంది. ముఖ్యంగా ఇక్కడి వాతావరణం, ఆతిథ్యం చాలా బాగున్నాయి' అని కొనియాడారు. స్వయంగా కొన్ని వంటకాలను పరిశీలించిన ఆమె స్వయంగా కిచెన్ లో కాఫీ కూడా తయారుచేసి అందరిని ఆశ్చర్యపరిచారు అక్కడ చేయబోయే వంటకాల గురించి మాట్లాడుతూ షెఫ్‌ల నైపుణ్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా.. బేల్ ట్రీ హెూటల్స్ అధినేత రాజారెడ్డి హెూటల్స్ పేరు వెనుక ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం, పరమశివునిపై తనకున్న భక్తి గురించి ఆసక్తికర విశేషాలు వెల్లడించారు. 'మేము మా హెూటల్‌కు 'బేల్ ట్రీ' అని పేరు పెట్టడానికి ప్రధాన కారణం శివుడు. బేల్ ట్రీ అంటే తెలుగులో బిల్వ వక్షం. బిల్వ పత్రం అంటే ఆ పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. 'త్రిదళం త్రిగుణాకారం' అంటూ మనం పూజించే ఆ బిల్వ దళాల చెట్టు పేరునే మా సంస్థకు పెట్టుకోవడం మాకు గర్వకారణం. శివుడు అన్నదాత కూడా. కాశీ అన్నపూర్ణేశ్వరి సమేతుడైన ఆ విశ్వేశ్వరుడి ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటున్నాము. మా హెూటల్స్ కు వచ్చే ప్రతి కస్టమర్‌కు మేము అందించే భోజనం ఒక ప్రసాదం లాంటిదని, అది వారికి పూర్తి తప్తిని ఇవ్వాలని మేము ఆశిస్తున్నాము. ఆ తప్తిని ఇచ్చే శక్తి ఆ భోలేనాథుడిదే అని నేను నమ్ముతాను. వ్యాపార పరంగా ఎన్నో పేర్లు ఉన్నప్పటికీ, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత ఉన్న బిల్వ వక్షం పేరును ఎంచుకోవడం వెనుక ఒక పాజిటివ్ వైబ్రేషన్ ఉంది. ఈ పేరు విన్నప్పుడల్లా ఆ శివయ్య గుర్తుకు వస్తారు. హెూటల్‌కు వచ్చే వారికి కూడా ఆ ప్రశాంతత, పవిత్రత అందాలనేది మా సంకల్పం. ఏ పని మొదలుపెట్టినా ఆ మహాశివుడి అనుమతి, ఆశీస్సులు ఉండాలి. అందుకే ఈ రోజు ఈ కిచెన్ విభాగాన్ని ప్రారంభించే సమయంలో కూడా మేము ఆయన్నే స్మరించుకున్నాము. శివుడికి ప్రియమైన ఈ 'బేల్ ట్రీ' పేరుతో మేము అందిస్తున్న ఈ సేవలు అందరికీ చేరువవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.' అని చెప్పారు. రాజారెడ్డి మాటల్లో శివుడి పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసం, తన వ్యాపారాన్ని కేవలం లాభాపేక్షతో కాకుండా ఒక ఆధ్యాత్మిక భావనతో జోడించి నిర్వహిస్తున్న తీరు అక్కడి వారిని ఎంతో ఆకట్టుకుంది. బేల్ ట్రీ హెూటల్స్ మరో యజమాని బాపిరెడ్డి మాట్లాడుతూ, కస్టమర్ల ఆరోగ్యానికి, రుచికి పెద్దపీట వేస్తూ ఈ కొత్త కిచెర్ష్ ను డిజైన్ చేసినట్లు తెలిపారు. అత్యాధునిక పరికరాలతో వంటగదిని పూర్తిగా శానిటైజ్డ్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ తో పాటు కాంటినెంటల్ వంటకాలను అందించడానికి ప్రత్యేక షెఫ్‌లను నియమించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులతో ఇంటి రుచిని తలపించేలా వంటలు సిద్ధం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు .మోనాలిసాను చూసేందుకు వచ్చినవారిని తనదైన శైలిలో నవ్వుతూ, అందరికీ అభివాదం చేస్తూ ఆమె అందరినీ ఆకట్టుకున్నారు. కొంతమంది అభిమానులతో సెల్ఫీలు దిగి వారిని ఖుషీ చేశారు. నటి మోనాలిసా రాకతో బేల్ ట్రీ హెూటల్స్ కిచెన్ ప్రారంభోత్సవం అట్టహాసంగా ముగిసింది. నాణ్యమైన ఆహారం, అద్భుతమైన రుచులతో ఈ హెూటల్స్ అతి త్వరలోనే నగరంలో హాట్ ఫేవరెట్‌గా మారుతుందని అందరు ఆకాంక్షించారు.

## ముగిసిన పదవ అంతర్జాతీయ కాన్ఫరెన్స్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఐ ఇ ఇ ఇ కమిటీ, హనోయో యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నాం ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ( రీసెర్చ్ ఇన్ ఇంటిలిజెంట్ కంప్యూటింగ్ ఇంజనీరింగ్ రైస్-2025 ) శనివారం ఘనంగా ముగిసింది. అబిడ్స్, చాపల్ రోడ్డు కళాశాలలో జరిగిన ఈ ముగింపు కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఏ వి ఆర్ శ్రీనివాస శర్మ (సి ఎఫ్ ఓ, ఎల్ %డ% టి హైదరాబాద్ మెట్రో రైల్), ప్రొఫెసర్ గుయెన్ థీ (డిప్యూటీ హెడ్, హనోయ్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, వియత్నం), వంశీ ముత్యపు (ఎం డి సౌత్ ఇండియా సి ఎస్ ఆర్ సమ్మిట్), షాగున్ పాల్ (మార్కెటింగ్ మేనేజర్ ఎల్ అండ్ టి మెట్రో రైల్), ప్రొఫెసర్ పి చంద్రశేఖర(ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ), ప్రొఫెసర్ టాంగ్ వన్ లోయన్(డైరెక్టర్, సెంటర్ ఫర్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, హనోయ్ యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నాం) పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన సింపోజియం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ వి ఆర్ శ్రీనివాస శర్మ (సి ఎఫ్ ఓ ఎల్ అండ్ టి) మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలు, కార్పొరేట్ సంస్థలు సంయుక్తంగా పనిచేసినప్పుడు విద్యార్థులు అనేక రకాలుగా అభివృద్ధి చెందుతారని చెప్పారు. పరిశ్రమలలో ఉత్పత్తి చేసే వస్తు సేవలకు క్లాస్ రూమ్ లో నేర్చుకునే పాఠ్యాంశాలకు పొంతన ఉండాలని అభిప్రాయపడ్డారు. నేడు భారతదేశానికి భారీ పరిశ్రమలు మరియు భారీ ప్రాజెక్టులు అవసరమని చెప్పారు. నేటి దేశ అవసరాలను తీర్చడానికి ఇంజనీరింగ్ విద్యార్థుల యొక్క కృషి అనివార్యమని గుర్తు చేశారు. ప్రొఫెసర్ గుయెన్ థీ గ మాట్లాడుతూ పరిశ్రమలలో ఉత్పత్తి చేసిన ఉత్పాదకాలను మార్కెటింగ్ ద్వారా మాత్రమే ప్రజలందరి దగ్గరకు తీసుకెళ్లగలమని అందుకోసం వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ పి చంద్రశేఖర (ప్రిన్సిపల్ , యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ) మాట్లాడుతూ పరీక్షలకు విద్యార్థులు ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నారని అంతే ప్రాముఖ్యతను పరిశోధనలు కూడా ఇవ్వాలని కోరారు. కృత్రిమ మేధ అన్ని రంగాలలోనూ ఒక విప్లవాన్ని తీసుకొని వచ్చిందని చెప్పారు. ప్రొఫెసర్ టాంగ్ వన్ లూయెన్‌లి (హనోయ్ యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నాం) మాట్లాడుతూ రోజు రోజుకి సైన్స్ మరియు టెక్నాలజీ అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు కొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతర్జాతీయ కాన్ఫరెన్స్కు హాజరైన డెలిగేట్స్ కంప్యూటర్ రంగంలో ప్రాముఖ్యత కలిగిన కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ మొదలగు రంగాలకు సంబంధించిన రీసెర్చ్ పేపర్లను ప్రజెంట్ చేశారు. ఉత్తమ పరిశోధనా పత్రాలను ప్రదర్శించిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. కళాశాల విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా పాటలు, నృత్యం, రాంప్ వాక్ తదితర అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కు సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే కృష్ణారావు గారు, మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి పాట్రన్స్ గా వ్యవహరించారు. కో ప్యాట్రన్స్ గా కళాశాల ప్రిన్సిపల్ డా. బి ఎల్ రాజు , డా. ఏ వినయ బాబు(డీన్ అకాడమిక్స్) , డా. సత్యప్రసాద్ లంక(డీన్ ఇన్నోవేషన్ అండ్ ప్లానింగ్) వ్యవహరించారు. కాన్ఫరెన్స్ యొక్క జనరల్ చైర్ గా డా. శివాని యాదవ్ మరియు కన్వీనర్స్ గా డా .జి శ్రీలత , డా. జి. కార్తీక్, డా. పి నారాయణ వ్యవహరించడం జరిగింది. డాక్టర్ విజయేందర్ కుమార్ కాపోలంకి (డైరెక్టర్,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్), అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీ ఏ రమేష్ గారు వివిధ కార్యక్రమాలను పర్యవేక్షించారు. వివిధ విశ్వవిద్యాలయాలు మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్ నుంచి డెలిగేట్స్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేష్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా గోవింద్ రాఠి ఏన్నికైనందున ఘనంగా సత్కరించిన పలువురు ఆత్మీయులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః మహేష్ బ్యాంక్ నూతన వైస్ చైర్మన్‌గా గోవింద్ రాఠి ఏకగ్రీవంగా ఏన్నికైన నేపథ్యంలో శనివారం కోఠి ఆంధ్రబ్యాంకు హస్మత్‌గంజ్‌లోని గోవింద్ రాఠి నివాసానికి పలువురు విచ్చేసి,ఆయననుకల్సి ప్రత్యేకంగా శాలువాకప్పి పుష్పగుచ్ఛంఅందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు. గోవింద్‌రాఠినికల్సి సత్కరించిన వారిలో శ్రీనివాస్ లోయా,విజయ్ మోదాని, సుమిత్‌రాఠి, శంకర్ యాదవ్, మనోహర్ సూర్యవంశీ, శ్రీనివాస్ లోయ, అమిత్ రాఠి, ఘన్‌శ్యామ్ తోష్నివాల్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా అందరుకల్సి బ్యాంక్ మాజీ చైర్మన్ రమేష్‌కుమార్ బంగ్‌నుకూడ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.